


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 10-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 104 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## శాస్త్రీయ ఆవిష్కరణలతో సమాజాన్ని ప్రభావితం చేయండి

- ఐఐటి ఢిల్లీ సంచాలకులు ఆచార్య వి.రామ్ గోపాల రావు
- ఘనంగా వర్సిటీ స్నాతకోత్సవం




ఆంధ్ర విశ్వకళాపరిషత్: శాస్త్రీయ ఆవిష్కరణలతో సమాజాన్ని ప్రభావితం చేసే దిశగా యువత అడుగులు వేయాలని ఐఐటి ఢిల్లీ సంచాలకులు ఆచార్య వి.రామ్ గోపాల రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరంలో నిర్వహించిన 85, 86వ సంయుక్త స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర గవర్నర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్ నుంచి వర్సిటీ తరపున గౌరవ డాక్టరేట్‌ను స్వీకరించారు. అనంతరం స్నాతకోత్సవ ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆచార్య రామ్ గోపాల రావు మాట్లాడుతూ మానవ జీవనాన్ని మరింత మెరుగు పరచే దిశగా శాస్త్రీయ అవిష్కరణలు ఉండాలన్నారు. స్నాతకోత్సవ పట్టాలను స్వీకరించిన తరువాత మీరు చేపట్టే పనిలో, వృత్తిలో అభిరుచితో పూర్తిస్థాయిలో పనిచేస్తూ ఉత్తమ ఫలితాలను ఇవ్వాలన్నారు.

తన జీవితంలో సాధించిన విజయాలన్నీ విద్యతోనే సాకారం అయ్యాయన్నారు. తన జీవితం ఐఐటి ముంబాయిలో ఎంటెక్ చేరిన నాటి నుంచి మారి పోయిందన్నారు. అత్యుత్తమ ఆచార్యులు, మార్గ దర్శకులు అంతకంటే ప్రధానంగా తరువాయి 8లో..

## నవరత్నాలతో రాష్ట్ర ప్రజలను ఆదుకుంటా

- ప్రజల గుండె చప్పుడు విన్నాను
- పోరాటం కొనసాగుతుంది
- పాదయాత్ర ముగింపు సభలో జగన్
- జనసంద్రంగా మారిన ఇచ్ఛాపురం
- మార్మోగిన జై జగన్ నినాదం






ఇచ్ఛాపురం : ప్రజాసంకల్పయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నాను. ఆ గుండె చప్పుడిని నా గుండె చప్పుడుగా మార్చుకున్నాను అని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. 3,648 కిలోమీటర్లు సాగిన చారిత్రాత్మక పాదయాత్ర ముగిసిన సందర్భంగా ఇచ్ఛాపురం పాత బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అశేష జనవాహిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 14 నెలలుగా 3648 కిలోమీటర్లు నడిచింది తానైనా.. నడిపించింది మాత్రం ప్రజలేనని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. నాలుగున్నరేళ్ల చంద్రబాబు హయాంలో దగాపడ్డ రైతన్నా.. మోసపోయిన తరువాయి 7లో..

## కోటా బిల్లుపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారు

రాజ్యసభలో ఆమోదం పొందుతుంది .. ప్రధాని ఆశాభావం



సోలాపూర్: ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, ఉద్యోగ రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు రాజ్యసభలోను ఆమోదం పొందుతుందని ప్రధాని నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని సోలాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించి రాజ్యసభ సభ్యులు ఈ బిల్లుకు ఎటువంటి అడ్డంకి లేకుండా ఆమోదం తెలపాలని ఆయన కోరారు. లోక్‌సభలో చారిత్రక బిల్లుకు ఆమోదం లభించింది. ఆర్థికంగా వెనుకబడిన తరువాయి 2లో..

## 'జగన్నా'యకుడు

భానుచందర్‌కు వైకాపా తీర్థం



శ్రీకాకుళం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సినీ నటుడు తరువాయి 2లో..

## పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

- రామాయపట్నంలో పోర్టు నిర్మాణం
- పేపర్ పరిశ్రమ ఏర్పాటుకు ఎంవోయూ
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్‌వన్
- సీఎం చంద్రబాబు నాయుడు



ప్రకాశం: రామాయపట్నంలో ఆసియా పల్ప్ అండ్ పేపర్, ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో పేపర్ పరిశ్రమ ఏర్పాటుకు ఎంవోయూ కుదుర్చుకుంది. రెండు దశల్లో రూ.24వేల కోట్ల పేపర్ పరిశ్రమ పెట్టుబడి పెట్టనుంది. పేపర్ పరిశ్రమ ద్వారా 4500 మందికి ప్రత్యక్షంగా, 12 వేల మందికి పరోక్ష ఉపాధి లభించనుంది. 50 వేల మంది రైతులకు లబ్ది చేకూరే అవకాశం ఉంది. పేపర్ పరిశ్రమలో ప్రతి ఏడాది 4.3 తరువాయి 2లో..

## సుప్రీం తీర్పు ఆచరించాలి

హైదరాబాద్: సీబీఐ డైరెక్టర్ ఆలోక్ వర్మపైన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రధాని నరేంద్ర మోదీకి చెంప పెట్టులాంటిదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. మోదీ నేరుగా సీబీఐలో ప్రవేశించి తనకి అనుకూలంగా ఉన్న వారిని తరువాయి 2లో..









## తమ న్యాయమైన కోర్కెల సాధనకై రెండోరోజు ధర్నా



రావులపాలెం: కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు రావులపాలెంలో ఎఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ దర్నాలో వివిధ సంఘాల కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొని సమ్మె జయప్రదం చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల, ఉద్యోగుల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తున్నాయని, కార్మిక చట్టాలను కుదించి బడా పెట్టుబడి దారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని సుప్రిం కోర్టు తీర్పు అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండు చేసారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణికి వ్యతిరేకంగా తహశీల్దారు కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి తహశీల్దారు కార్యాలయంలో తమ కోర్కెల సాధనకై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భముగా కర్రి రామిరెడ్డి మాట్లాడుతూ అసంఘటిత కార్మిక సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని, స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులు పట్టణాలకు వలసపోతున్నారని దీంతో పట్టణ ప్రాంత కార్మికుల ఉపాధి హరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ సంక్షోభాన్ని పరిరక్షించాలని, కార్మిక హక్కులకు రక్షణ కల్పించాలని డిమాండు చేసారు. ఆశా నాయకురాలు ఎమ్ దుర్గ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతం అమలు చేయాలని డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకురాలు బేబిరాణి, బికెఎమ్‌యు జిల్లా నాయకులు కొండా దుర్గారావు, ఆర్టీసి యునైటెడ్ వర్కర్లు, యూనియన్ నాయకులు జి శ్రీనివాస్, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు, కొబ్బరి ఒలుపు, దింపు కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, పారిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌కు భూమి పూజ



విశాఖపట్నం: విశాఖ దక్షిణం, 20వ వార్డు అత్యంత రద్దీ ప్రాంతమైన జగదాంబ సెంటర్లో రూ. 9.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మోడ్రన్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సిస్టంకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, జీవీఎంసీ కమీషనర్ హరినారాయణ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని సంక్రాంతి పండుగలా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటి మల్టీ పార్కింగ్ ఇదే నని ఎమ్మెల్యే తెలిపారు. సింగపూర్ సాంకేతిక పరిజ్ఞానంతో దీనిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అత్యంత రద్దీ ప్రాంతమైన ఇక్కద పార్కింగ్ సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీంతో ఇక్కడకు రావలసిన వినియోగదారులు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారన్నారు.

ఓల్డ్‌సిటీ అనే ముద్ర చెరిపేసి, గోల్డ్‌సిటీగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. త్వరలోనే మెట్రోరైలు పనులు కూడా ప్రారంభమవు తాయన్నారు.

ఈ కార్యక్ర మంలో మూడోజోన్ కమిషనర్ చిట్టిబాబు, డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ సురేష్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సత్యనారాయణ, ట్రాఫిక్ ఎడీసీపీ కింజవరపు ప్రభాకర్, స్మార్ట్ సిటీ ఆఫీసర్ జి. నరసింగరావు, యూసీడీ ఏపీడీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి మార్కెట్ కమిటీ ప్రహరీ గోడకు శంఖుస్థాపన

భీమునిపట్నం: భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రహరీ గోడ శంకుస్థాపన బుధవారం ఉదయం మార్కెట్ కమిటీ చైర్మన్ మెంబర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ.నాగభూషణం మాట్లాడుతూ భీమిలి మార్కెట్ యార్డు నందు ప్రహరీ గోడ నిర్మాణంనకు రూ.18 లక్షలు, కార్యాలయ భవనం మెయింట్ నెన్స్ కు రూ.9 లక్షలు,మరియు పద్మనాభం సబ్ మార్కెట్ యార్డు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 8..25 లక్షలు మొత్తం రూ. 35.25 లక్షల బడ్జెట్ మంజూరైనట్లు చెప్పారు. భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నూతన భవనం నిర్మాణం కొసం రూ.65 లక్షలతో ప్రతిపాదనలు గుంటూరు మార్కెట్ కమిటీ సంచాలకు పంపినట్లు తెలియజేశారు. ఈ బడ్జెట్ మొత్తం మంత్రి గంటా.శ్రీనివాసరావు సహకారంతో ఈ బడ్జెట్ మంజూరు కాబడిచున్నట్లు తెలిపారు.బడ్జెట్ మంజూరు అయిన వెంటనే నూతన కార్యాలయనకు శంఖుస్థాపన జరుగునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి.రామకృష్ణ,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదేవి రెస్టారెంట్ అధినేత "కాసుబాబు" జన్మధిన వేడుకలు

అమలాపురం,: ప్రముఖ వ్యాపారవేత్త శ్రీదేవి బార్ రెస్టారెంట్ యజమాని గంగుమళ్ళ షణ్ముకేశ్వరరావు(కాసుబాబు)జన్మధిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంగళవారం భూపాయ్యఅగ్రహారంలోని లూయి అందుల పాఠాశాలలో దివ్యంగల నడుమ కేక్ కట్ చేసి వారితో ముచ్చటించారు. అనంతరం వారికి బోజన ఏర్పాట్లు స్వయంగా ఏర్పాటుచేసారు. తన ఇంటివద్ద పేదరోగులకు పాలు, రొట్టెలు, పళ్ళు పంచారు. తదనంతరం కాసుబాబు అభిమానులు ఏర్పాటుచేసిన జన్మధిన వేడుకల్లో బారీ కేక్ కట్ చేసి పుట్టినరోజువేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, వ్యాపారవేత్తలు,స్నేహితులు భారీగా బాణాసంచా కాల్చారు. అనంతరం వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భద్రకాళీ రియల్ఎస్టేట్ అధినేత అరెగెల బుజ్జి, గొలగం నాయుడు, అడపా సూరిబాబు, సూధా చిన్న, ఎస్.ఎస్.నాయుడు, మద్దూరి రాజు, మద్దిశెట్టి నాగన్న, గారపాటి వంశీ, గంధం గోపాల్, మామిడిపల్లి దొరబాబు, నాని, పళ్ళచోళ్ళ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీకి వెళ్తున్న 4వ వార్డ్ వై.కా.పా. శ్రేణులు



భీమునిపట్నం: మహానేత తనయుడు వై ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ముగింపు సభకు జీ.వి.ఎం, సి నాలుగవ వార్డ్ మరియు కొమ్మాది లో వై కా పా నాయుకుల బస్సుల లోను కారుల లోను వందలాది మంది నాయుకులు కార్యకర్తలు ర్యాలీ గా వెళ్ళారు.ఈ ర్యాలీని వార్డ్ అద్యక్షులు బొట్ట.అప్పలరాజు, గౌరవ అద్యక్షులు గాదే రోసిరెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా అద్యక్షురాలు వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శులు పోతిన సూరిబాబు, బోయి.సూరిబాబు, జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## కోటా బిల్లుపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారు

వారిని ఆదుకునేందుకు వారికి విద్య, ఉద్యోగ అవకాశాలు లభించేలా చేయడం కోసం 10 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తూ తీసుకొచ్చిన ఈ బిల్లు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తోంది. మా నినాదం ఒక్కటే సబ్‌కా సాత్.. సబ్ కా వికాస్. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కొంతమంది అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. కానీ రాజ్యసభ సభ్యులు ప్రజాభీష్టం మేరకు ఈ బిల్లుకు ఆమోదం తెలుపుతారని భావిస్తున్నాను. కోటా బిల్లు కోసం మాత్రమే రాజ్యసభ సమావేశాలను ఒక రోజు పొడిగించాం అని మోదీ తెలిపారు. పౌరసత్వ సవరణ బిల్లుపైనా ఆయన స్పందించారు. ఈ బిల్లు కారణంగా అసోం వంటి ఈశాన్య రాష్ట్ర ప్రజల హక్కులకు ఎటువంటి భంగం వాటిల్లదని భరోసా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

మిలియన్ టన్నుల ఉత్పత్తి కానుంది. రామాయపట్నంలో పోర్టు, పేపర్ పరిశ్రమ ఏర్పాటు ఒక చరిత్ర అని సీఎం చంద్రబాబు చెప్పారు. రామాయపట్నం ఒక మంచి లాజిస్టిక్ పోర్టుగా మారుతుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ నెంబర్‌వన్‌గా ఉన్నామని ఆయన తెలిపారు. ఏపీ పెట్టుబడులకు స్వర్గధామంలా మారిందని, పోర్టు, పేపర్ పరిశ్రమ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని సీఎం తెలిపారు. ప్రతిపక్ష నేతలు పరిశ్రమలను అడ్డుకోవాలని చూసినా ప్రజలే వాళ్లను తిప్పి కొడుతున్నారని పేర్కొన్నారు. ఏపీ తీర ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని చంద్రబాబు చెప్పారు.

## 'జగన్నా'యకుడు

భానుచందర్ వైఎస్సార్ సీపీలో చేరారు. జననేత పార్టీ కండువా కప్పి భానుచందర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరుగుతున్న ప్రజా సంకల్పయాత్ర ముగింపు ఘట్టంలో పాల్గొన్న భానుచందర్ మాట్లాడుతూ... ప్రజల కోసం తపించే వైఎస్ జగన్ లాంటి నాయకుడిని ఇప్పటి వరకు చూడలేదని అన్నారు. జనంతో ఇంతగా కలిసిపోయే నాయకుడు వైఎస్ జగన్ ఒక్కరేనని.. ఆయనకు ఎవరూ సాటి రారని పేర్కొన్నారు. 2019 నుంచి మరో 20 సంవత్సరాల పాటు వైఎస్ జగనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారంటూ వ్యాఖ్యానించారు. కాగా కొన్నిరోజుల క్రితమే భానుచందర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. శ్రీకాకుళం జిల్లాలో సాగిన ప్రజాసంకల్పయాత్రలో భాగంగా గతేడాది డిసెంబర్‌లో వైఎస్ జగన్‌ను భానుచందర్ కలిశారు. ఆరోజే తాను పార్టీలో చేరే విషయంపై చర్చించారు.

## సుప్రీం తీర్పు ఆచరించాలి

తీసుకొచ్చి పెట్టుకున్నారని, అందులో భాగంగానే అవినీతి అధికారిని తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. సీబీఐపై సీబీఐయే దాడులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ నారాయణ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. సీబీఐలో ఏర్పడిన సంక్షోభంతో ఆ సంస్థ అప్రతిష్టపాలైందని.. దీనికి కారణమైన ప్రధాని మోదీ దేశ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

### బిల్లును మేం తప్పుపట్టట్లేదు కానీ..:

## హఠాత్తుగా ఎందుకు తెచ్చారో?

- రిజర్వేషన్ల గణాంకాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయా?
- ఉపాధి కల్పన లేకుండా ప్రయోజనమేంటి?
- కాంగ్రెస్ పక్షనేత ఆనంద్ శర్మ

దిల్లీ: ఆర్థికంగా వెనుకబడిన వారికి 10శాతం రిజర్వేషన్ల బిల్లుపై రాజ్యసభలో వాడీవేడి చర్చ జరుగుతోంది. ఈ బిల్లును తాము తప్పు పట్టడం లేదని, కానీ హఠాత్తుగా ఎందుకు తెచ్చారన్నదే తమకు అర్థంకాని విషయమని రాజ్యసభలో కాంగ్రెస్ పక్షనేత ఆనంద్ శర్మ అన్నారు. మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు భాజపాకు గుణపాఠం నేర్పాయని, కొద్ది నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో బిల్లును ఎందుకు హడావిడిగా తీసుకొచ్చారని ప్రశ్నించారు. సాంఘిక, రాజకీయ సమాన అవకాశాలు కల్పించాలని ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చెప్పారని, స్వతంత్ర భారతంలో ప్రజలందరికీ భద్రత ఉండాలన్నారని ఈ సందర్భంగా ఆనంద్‌శర్మ గుర్తు చేసుకున్నారు. అచ్చేదిన్ అచ్చేదిన్ అన్నారు.. ఆ అచ్చేదిన్ ఎప్పుడొస్తుందో దేశమంతా ఎదురుచూస్తోందని వ్యాఖ్యానించారు.

వారి వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా?

రూ. 8 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి రిజర్వేషన్లను వర్తింపజేస్తామంటున్నారు. మరి వార్షికాదాయం రూ.8లక్షలు లోపు ఉన్నవారి గణాంకాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయా? అని ఆనంద్ శర్మ ప్రశ్నించారు. మోదీ హయాంలో దేశంలో మిలియన్ల ఉద్యోగాలకు కోతపడిందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలు ఏటికేడు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగాల్లో భారీగా కోతపడిందన్నారు. ఈ అంశంపై విస్తృతంగాచర్చ జరగాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాజ్యాంగపరంగా ఇబ్బందులు వస్తాయని చెప్పారు.

ఉపాధి కల్పన లేకుండా
రిజర్వేషన్లతో ప్రయోజనమేంటి?

ప్రస్తుతం రిజర్వేషన్ల అమలు ఎలా ఉంది.. ఆ ఫలాలు ఎలా అందుతున్నాయనే అంశంపై చర్చించాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ గాడిలో లేదు.. ఉద్యోగాల కల్పన లేదని విమర్శించారు.

# నేడు శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



రావులపాలెం : కలియుగ ప్రత్యక్షదైవం కోరిన వెంటనే వరాలిచ్చే ఏడుకొండల వెంకన్న కళ్యాణ మహోత్సవం ముసలి రామాలయ ప్రాంగణంలో నేడు సాయంత్రం నిర్వహించనున్నట్లు మన్యం సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. అతి పవిత్రమైన ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అఖండ భరతావనిలో పవిత్ర పుణ్యక్షేత్రాల్లో తిరుమల క్షేత్రం ప్రసిద్ధమైనదని, ఇక్కడ వెలసిన శ్రీనివాసుడు నిత్య కళ్యాణం పచ్చతోరణంగా వెలుగొందుతూ తన భక్తులందరినీ భేదభావం లేకుండా అనుగ్రహిస్తున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో స్థానిక ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవమును నిర్వహిస్తామని, ఈ కళ్యాణోత్సవానికి అన్ని ప్రాంతాలనుండి విశేషంగా తరలివచ్చి స్వామి కళ్యాణాన్ని తిలకించాలని కోరారు. కళ్యాణోత్సవం చేయించడం వల్ల, వీక్షించడం వల్ల దీక్షాఫలం, ధర్మఫలం, అర్థఫలం, పురుషార్థ ఫలం పొంది మోక్షాన్ని పొందుతారని, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం చేయించడమే మానవ జీవనానికి పరమావధి అని వేదాలు వెల్లడిస్తున్నాయని, కళ్యాణం తలకించడంతోనే సకల శుభాలు కలుగుతాయని, సంపదలు సమకూరుతాయని, వైకుంఠంలో మహా విష్ణువు ప్రాప్తి లభిస్తుందని వేద పండితులు తెలుపుతున్నారు. ఈ కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ప్రచార రథంను రావులపాలెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వపు అధ్యక్షులు మన్యం సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రచార రథం అన్ని గ్రామలకు వెళ్ళి శ్రీనివాస కళ్యాణ వైశిష్ట్యాన్ని తెలియజేస్తుందని తెలిపారు. రథోత్సవ ప్రారంభంలో మన్యం భాను, కె. కామరాజు, శ్రీఖాకోళ్ళపు సుబ్బారావు, కొంపెల్ల రామ సోమయాజులు, మన్యం గంగాధరరావు, మల్లిడి ఆంజనేయరెడ్డి (సిటి) టిటిడి ధర్మ ప్రచార సభ్యులు నాగరాజు, ప్రభాకర్, మన్యం పర్వత వర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక చర్యలపై ఆందోళన

రాయగడ : పార్లమెంటు సభ్యుడుగా ఉండి చట్ట వ్యతిరేకంగా పనుల ఆదేశపత్రాలు(వర్క్ ఆర్డర్) జారీ చేయడం సరికాదని, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే సహించేది లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పండా అన్నారు. కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ జిన్నూహిక్కాక తనకు సంబం ధం లేని ఓఎంసీ(ఒడిశా మైనింగ్ కార్పొరేషన్) నిధులతో కాశీపూర్ సమితిలో పలు అభివృద్ధి పథకాలపై గుత్తేదారులకు పని ఆదేశ పత్రాలు జారీ చేశారని ఆరోపించారు. అంతేకాక తన సొంత లెటర్ ప్యాడ్‌పై బీడీఓకి ఆదేశించారని వాటి నకలును చూపిస్తూ ఆరోపించారు. ఇప్పటివరకూ కాశీపూర్‌లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, ఎన్నికల ఏడాది కావడంతో పనులు చేస్తున్నారన్నారు. సీఎం కాశీపూర్ సమితిలో అభివృద్ధి పనులకు మోగావ్...మోబికాస్ పథకం ద్వారా రూ.5 కోట్లు ప్రకటించినా నేటికీ నిధులు మంజూరు కాలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మకరందముదిలి, సంకర్షణ మంగరాజు, సప్తగిరి ఉలకా తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మపురలో సుందరీకరణకు పెద్దపీట

### రూ.30 లక్షలతో పలు కూడళ్లలో పనులు



బ్రహ్మపుర : నగరంలో అభివృద్ధి పనుల్లో భాగంగా, నగరానికి మరింత శోభ చేకూర్చే దిశగా బీఎమ్సీ వివిధ చోట్ల సుందరీకరణ కోసం తగిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల గోడలపై అందమైన, సందేశాత్మక చిత్రాలను గీయిస్తున్నారు. పలుచోట్ల రంగుల ఫౌంటెయిన్లు, రాత్రి వేళల్లో ఆకట్టుకునే రీతిలో రంగుల విద్యుత్తు దీపాలతో నిండిన ఆకృతులను ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట, కమిషనర్ నివాస గృహం పక్కన రూ.10 లక్షలతో సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ రంగుల ఫౌంటెయిన్, అడవి దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. ఇందులో ఐ లవ్ బేమ్ ఆకృతిని, ఇరువైపులా పులులు, జింకలు సంచారి స్తున్నట్లు అందమైన ఆకృతులను ఏర్పాటు చేస్తున్నారు. వీటిని స్థానిక చిత్రకారుడు రాజ్‌కుమార్ స్వయంగా పనులను చేపడుతున్నారు. దీనిపై బీఎమ్సీ కమిషనర్ చక్రవర్తిసింగ్ రాథోడ్ మాట్లాడుతూ ఇదివరకు కల్లికోట విశ్వవిద్యాలయం వద్ద మొదటిసారిగా సుందరీకరణ కోసం వాటర్ ఫౌంటెయిన్, పచ్చని లాన్, దానిపై విదేశీ పక్షుల బొమ్మలను పొందుపరిచామన్నారు. అంతకుముందు గాందీనగర్ పైరోడ్డులో రంగుల ఫౌంటెయిన్‌ను ఏర్పాటు చేశా మని, ఇప్పుడు మరో మూడు చోట్ల సందర్శకులను ఆకట్టుకునే రీతిలో కొత్త తరహాలో సుందరీ కరణ ఆకృతులను రూపొందించే పనులను చేపడుతున్నామని రాథోడ్ పేర్కొన్నారు. ప్రస్తుతం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పనులు చివరి దశకు చేరుకున్నాయి. దీన్ని మరో వారం రోజుల్లో ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. దీని తర్వాత కొమ్మాపల్లి, ఎమ్కేసీజీ కళాశాల, ఆసుపత్రి ప్రవేశ ద్వారం, అస్కారోడ్డు ఫస్ట్‌గేటు వద్ద కూడా రంగుల ఫౌంటెయిన్లతో కూడిన పలు ఆకర్షణీయ సుందరీకరణ పనులు కొనసాగిస్తామని ఆయనన్నారు. అధిక వాహనాలు, ప్రజల సంచార ప్రాంతాల్లో కనువిందు గొలిపేలా సుందరీకరణ పనులు చేపడుతున్నామని కమిషనర్ రాథోడ్ చెప్పారు. తొలి విడతలో రూ.30 లక్షలతో మూడు చోట్ల సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు కమిషనర్ రాథోడ్ పేర్కొన్నారు. ఈ పనుల కోసం జిల్లాపాలనాధికారితో ఇది వరకే చర్చించామని, అవసరమైతే మరిన్ని చోట్ల వీటిని ఏర్పాటు చేస్తామని కమిషనర్ చెప్పారు.

## దివ్యాంగులకు ప్రాధాన్యత

### దివ్యాంగుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టరు రామన్



వేలూరు : వేలూరు జిల్లాలోని దివ్యాంగులకు ఆవిన్ పాల బూత్‌ల ఏర్పాటుకు తగిన ప్రాధా న్యత ఇస్తామని జిల్లా కలెక్టరు రామన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో దివ్యాంగుల కోసం ప్రతి నెలా నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో దివ్యాంగులు ఇళ్ల పట్టాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, గుర్తింపు కార్డులు, తదితర కోర్కెలతో కూడిన వినతి పత్రాలను కలెక్టరుకు అందజేశారు. వినతులను సంబంధిత శాఖాధి కారులు అందజేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లా డుతూ... జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ తరపున పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల తరపున విద్యావంతులైన దివ్యాంగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం దివ్యాంగులు ఆవిన్ పాల బూత్‌లను ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత నివ్వాలని నిర్ణయించామన్నారు. ఇందుకోసం రూ.25 వేలు రాయితీ అందజేస్తామని తెలిపారు. స్వయం ఉపాధి పొందాలనుకునే దివ్యాంగులకు సహ కార సంఘాల తరపున రూ. 25 వేలు రాయి తీలు ఇస్తామన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

## ఎంపీపీ చిన్నయ్యమ్మ



మాకవరపాలెం : భవిష్యత్ తరాలకు మంచి భవితనందించే నాయకులు దేశంలో కొంత మందే ఉన్నారని, అటువంటి వారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకరని మాకవరపాలెం మండల అధ్యక్షురాలు రుత్తల చిన్నయ్యమ్మ అన్నారు. మాకవరపాలెంలో బుధవారం ఆరో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని రానున్న 2019 సాధారణ ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టంకట్టాలని పిలుపునిచ్చారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా సాగునీటిని మాకవరపాలెం మండలంలోని పలు గ్రామాలకు చేర్చేందుకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇదే జరిగితే మాకవరపాలెం మండలంలో ఏడాదికి రెండు పంటలు పండించేందుకు వీలుటుందన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు త్వరగతిన పరిష్కరించి, లబ్ధిదారులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు అధికారులను, ప్రజాప్రతినిధులను కట్టిపడేశాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కసిపల్లి కుమారి, తహసీల్దార్ శ్రీనివాసకుమార్, ఎంపీడీవో ఎం.ఉదయశ్రీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వబ్బలరెడ్డి వెంకటరమణ, తెదేపా నాయకులు రుత్తల జోగిపాత్రుడు, దుబాసి వెంకట గిరి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ డేల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



మధురవాడః బుధవారం మధురవాడలో గల గ్రీన్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు వైబోవంగ జరిగాయి ,సంస్థ చైర్మన్ సుంకర రవీంద్ర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ,పల్లె వాతావరణం ప్రతిబంభించే విధంగా గొబెమ్మలు ,హరిదాసు , బొమ్మల కొలువు తదితర అంశాలు ఆకట్టుకొన్నాయి . ఈ సందర్భంగ చైర్మన్ రవీంద్ర మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి అత్యంత ముఖ్యమైనదిగ పేర్కొన్నారు తమ స్కూల్లో పిల్లలకు విద్య, ఆటపాటలతో బాటు సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు .ప్రపంచానికే ఆదర్శముగా వున్నా తెలుగు సంస్కృతిని చిన్న వయసు నుంచే అలవర్చుకొనేలా తీర్చిదిద్దుతున్నామన్నారు .కార్యక్రంలో భాగంగా భోగిమంటలు వేసి విద్యార్థులు ఉత్సహంగా సంక్రాంతి పాటలకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు అంతరం ఏర్పాటు చేసిన రంగవల్లికలు ,పతంగుల పోటీలకు తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్య తేజ, దీపు దాస్ ,ప్రిసిపల్ దివ్య దాస్ ,విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గున్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త చంద్రబాబు నాయుడును గెలిపించండి

## మాధవధారలో 6వ విడత జన్మభూమి



మాధవధారః రాష్ట్ర విభజనతో ఇబ్బందులలో ఉన్న రాష్ట్రానికి ప్రజలకు అండదండగా ఉంటూ పేదల సంక్షేమమే తమ ధ్యేయమని వారి అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు పేర్కొన్నారు. స్థానిక 39వ వార్డు మాధవధారలో బుధవారం మాధవస్వామి కళ్యాణమండపంలో ఘనంగా 6వ విడత జన్మభూమి - మన ఊరు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా 37 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు మాట్లాడుతూ అశాస్త్రియంగా హేతుబద్ధత లేకుండా జరిగిన రాష్ట్ర విభజనతో ఇబ్బందులలో ప్రజలు ఉంటే వారిలో మనోధైర్యాన్ని నింపి అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. రాజధాని నిర్మాణం కొరకు సంవత్సరానికి 3 పంటలు పండే భూములను రైతులు సైతం స్వచ్ఛందంగా ఇస్తున్నారంటే తెలుగుదేశం నాయకుడు అన్ని రాజధానులకంటే మెరుగైన రీతిలో అమరావతిని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

అంతేకాకుండా 183 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రాబు నాయుడుకే దక్కుతుందని తెలియజేసారు .

2019లో జరిగే ఎన్నికలలో మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి చంద్రబాబు నాయుడును ఎన్నుకొని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ నోడల్ అధికారి ఏ.డి.సి మూర్తి సభాధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ ఉత్తర నియోజక వర్గం శాసన సభ సభ్యుడు పెనుమత్స విష్ణుకుమార్ రాజు విచ్చేశారు .గౌరవ అతిథులుగా ఏం బీసీ ఛైర్మెన్ కాకి గోవిందరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవాల నారాయణ స్వామి ,జన్మభూమి కమిటీ సభ్యులు రొంగలి మహేశ్వరరావు ,అధిక సంఖ్యలో ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు .

# క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ



నర్సీపట్నంః నర్సీపట్నం శివపురం బాలికల కళాశాల క్రీడా మైదానంలో అయ్యన్న క్రికెట్ టోర్నమెంట్ ఛాంపియన్స్ లీగ్‌లో పాల్గొన్న 110 జట్లకు క్రికెట్ కిట్లను అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ సెమీ ఫైనల్స్ బుధవారం నుంచి ఫ్లడ్ లైట్ల వెలుగులో ప్రారంభమయ్యా యన్నారు. యువకులను క్రీడల పట్ల మరింత ప్రోత్సహించడం ద్వారా ప్రతిభని వెలికి తీయడానికి వీలుం టుందన్నారు. అనంతరం పలువురు యువకులు నృత్యాలు, పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపిపి సుకల రమణమ్మ, కౌన్సిలర్ పైల గోవిందరావు, నర్సీపట్నం క్రికెట్ డెవలప్‌మెంట్ అసోషియేషన్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 10శాతం రిజర్వేషన్‌పై హర్షం

నర్సీపట్నంః అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పించిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీకి భారతీయ జనతా యువమోర్చ కృతజ్ఞతలు తెలియజేస్తుందని బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి నగిశెట్టి గంగబాబు తెలిపారు. బుధవారం నర్సీపట్నంలో విద్యార్థులతో కలిసి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగబాబు మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం దేశసమగ్రాభివృద్ధి దిశగా రిజర్వేషన్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారికి విద్య, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్ల ప్రతిపాదనకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. ఏడాదికి రూ.8లక్షల తక్కువ ఆదాయం ఉన్న అగ్రకులాల వాళ్లకు ఈ రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. లోక్ సభలో 323ఓట్ల భారీ మెజారిటీతో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్ల బిల్లు 124వ రాజ్యాంగ సవరణ బిల్లుగా ఆమోదం పొందిందన్నారు. ఈ బిల్లు పాస్ అవ్వడం వరకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# పండుగ పూటా పస్తులేనా?

## రెండు నెలలుగా జీతాల్లేవు .. 15 నెలలుగా టిఎ బిల్లుల్లేవు

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు అప్పలరాజు




రోలుగుంటః కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. పింఛన్ సౌకర్యం, బీమా సౌకర్యం, మౌలిక సదుపాయాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేపట్టారు. ఆదరణ పథకంతో పాటు ఏ పథకం సమావేశాలకైనా సభ నింపే జనంగా గుర్తించడం మానుకోవాలన్నారు. పది రెట్లు పని భారం పెంచి రెండు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కె.కృష్ణవేణి, మండల నాయకులు రాజేశ్వరి, అనంత, జగద, సత్య అధిక సంఖ్యలో ఆయాలు పాల్గొన్నారు.

# సజావుగా జన్మభూమి - మా ఊరు



మధురవాడః మహా విశాఖ 5 వ వార్డులో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది . జోన్ 1 కమీషనర్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో , విశాఖ రూరల్ తహశీల్ధార్ నరసింహ రావు ,పి ఎం పాలెం సి ఐ వెంకు నాయుడు తదితరులు మాట్లాడారు .బీమిలి ఇంచార్జి అధికార ప్రతినిధి చిక్కాల విజయబాబు మాట్లాడుతూ ఈ జన్మభూమి మా ఊరు మనందరి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేసిపెట్టిందని హరువులైన ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం 5 వ వార్డులోని 42 సాధికారిక గ్రూపులకు కోటి ముప్పై లక్షల రూపాయల విలువు చేసే చెక్ ను అందజేశారు , సభావేదిక వద్ద ఏర్పాటుచేసిన స్టాల్లు లో దరఖాస్తులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ,రెవిన్యూ అధికారులు , జీవీఎంసీ జోనల్ అధికారులు, మరియు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గున్నారు.

# వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

## గవర్నర్ నుంచి స్వీకరణ




గవర్నర్ నుంచి డాక్టరేట్ పట్టా స్వీకరిస్తున్న ఝాన్సీ రాణి

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎస్.ఝాన్సి రాణి డాక్టరేట్ స్వీకరించారు.

బుధవారం జరిగిన 85,86 సంయుక్త స్నాతకోత్సవంలో ఆమె గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ ఉత్తర్వులను అందు కున్నారు. విభాగ ఆచార్యులు వి.వల్లీ కుమారి పర్యవేక్షణలో 'కంటెంట్ మేస్డ్ ఇమేజ్ రిట్రైవల్ టెక్నిక్స్' అంశంపై ఝాన్సీ పరిశోధన జరిపారు.

# జగన్‌కు సంఘీభావంగా పూజలు

## పోలమాంబకు మొక్కులు చెల్లించుకున్న కార్యకర్తలు



అనకాపల్లి : అనకాపల్లి పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య దర్శి గైపురి రాజు ఆధ్వర్యంలో ప్రియతమ నాయకులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఇడుపుల పాయ నుండీ ఇచ్ఛాపురం వరకు తలపెట్టిన ప్రజాసంకల్ప యాత్ర పూర్తి అయిన సందర్భంగా. ఆర్ టీ సి కాంప్లెక్ దగ్గర గల పోలమాంబ గుడి లో ముఖ్య అతిథులు వై యస్ ఆర్ కాంగ్రేస్ పార్టీ ముఖ్య నాయకులు (మాజీ కౌన్సిలర్) కొణతాల మురళీ క్రిష్ణ ,యువజన నాయకులు జాజుల రమేష్ చేతుల మీదగా పూజలు నిర్వహించి కేక్ కటింగ్ చేయ టం జరిగింది. ప్రజలకోసం 341 రోజులు సుమారు 3648 రోజులు ప్రజల మధ్య పాద యాత్ర చేస్తూ ,జగన్ మోహన్రెడ్డి గారు ప్రపంచ వ్యాప్తం గ ప్రశంసలు పొందారని అయన కష్టాన్ని గుర్తించి రాబోయే ఎన్నికలలో ఆయ నకు రాష్ట్ర ముఖ్య మంత్రిగా పట్టం కట్టడానికి సిద్ధం గా ఉన్నట్లు కొనియాడారు, మూలా హేమ, కుండల రామకృష్ణ, కొన ఉమా మహేష్, మునూరు శ్రీను,ఆకుల సంతోష్, మల్ల రామచంద్రరావు, కౌన్టన్య, ఇల్లపు ప్రతాప్ సాయి, డొంక సతీష్, సూర్య,పెంట సీతారాం, అల్లుమల్ల బాబ్జి, కృపానందం, కుర్మా రమేష్, మహిళలు యువకులు పాల్గొనడం జరిగింది.


రక్షణ మంత్రిత్వ శాఖ

నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం

(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

ఇ-టెండరు ప్రకటన

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పిఐ/18-19/158**

1. ఎన్‌డి(వి) వద్ద ల్యాబ్ విభాగమునకు డిజాల్వ్ ఆక్సిజన్ మీటరు కల్పనకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా సీలు చేసిన డిజిటల్ టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 28,700/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 26 జనవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0176/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**


# స్వచ్ఛత సుందరీకరణకు ప్రాధాన్యతనివ్వండి

## - కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : జివియంసి పరిధిలో నగర స్వచ్ఛత, సుందరీకరణకు ప్రాధాన్యత నివ్వాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా ఎర్నిమ్మ గుడి పరిసర ప్రాంతాలు సందర్శించి అపారిశుధ్యానికి తావులేకుండా చూడాలని పేర్కొన్నారు. రైల్వేస్టేషన్ ఏరియాలో గోడలు, కెర్బివాల్స్, పుట్‌పాత్‌లు వెంటనే శుభ్రం చేయించి అవసరమైన చోట మరమ్మత్తులు చేయవలసినదిగా ఇ.ఇ చిరంజీవికి కోరారు.

రైల్వేస్టేషన్ దగ్గర లో ఉన్న ఆటోవారిని మరియు రోడ్లపై ఉన్న టిఫిన్ బండిని నిర్దేశించిన స్థలంలో మాత్రమే ఉంచి ప్రజలకు సహకరించలసినదిగా కోరారు.

రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ లో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్వాహకులకు డబ్బులు వసూలు చేయరాదని తెలిపారు. రైల్వేస్టేషన్ దగ్గర ఉన్న ఆటోడ్రైవర్లకు, ప్రయాణీకులకు పబ్లిక్ టాయిలెట్స్ వాడి స్వచ్ఛతకు సహకరించవలసినదిగా కోరారు.పర్యటనలో నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూరి, సి.యం.ఓ.హెచ్ డా.ఎ.హేమంత్, ఎ.యం.ఓ.హెచ్ మురళీ మోహన్, ఇ.ఇ చిరంజీవి, ఎసిపి అమ్మాజీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.


RELIANCE HOME FINANCE

RELIANCE HOME FINANCE LIMITED

బ్రాంచ్ ఆఫీసు: 47/11/5, 1వ లైను, మోహన్ అర్కేడ్, సంగం & శరత్ థియేటర్ వెనుక, డైమండ్ పార్కు ప్రక్కన, దొండపర్తి, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ 530016, రిజిస్టర్ ఆఫీసు: రిలియన్స్ సెంటర్, 6వ అంతస్తు, సౌత్ వింగ్, ప్రభాత్ కాలనీ ప్రక్కన, శాంతాక్రాజ్ (ఈస్ట్), ముంబాయి - 400055

స్వాధీన ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టాలు, 2002 యొక్క నియమం 8(2) ప్రకారం)

క్రింద పేర్కొన్న రుణ గ్రహీతలు/సహరుణ గ్రహీతలు/తాకట్టుదారులు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుంచి ఆర్థిక సాయం పొందియున్నారు. మేము తెలియచేయునది ఏమనగా ఆర్థిక సాయం మా నుంచి పొందినప్పటికీ సదరు రుణ గ్రహీతలు/సహరుణ గ్రహీతలు/తాకట్టుదారులు గడువు తేదీల ప్రకారం చెల్లించాల్సిన వడ్డీ మరియు మూలధనమును తిరిగి చెల్లించడంలో పలు తప్పిదములు చేసినారు. ఖాతాను సదరు తేదీలలో నాన్ పర్‌ఫార్మింగ్ అస్సెట్‌గా నేషనల్ హౌసింగ్ బ్యాంకు ద్వారా జారీ కాబడిన వర్గీకరించి, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి నిర్ణయం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క సెక్యూరిటీజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ క్రింద & సెక్షన్ 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 3తో వర్తించు దాని క్రింద అధికారముతో ఎస్ఎఆర్ఎఫ్ఎ ఇఎస్ఐ చట్టం, 2002 యొక్క సెక్షను 13(2) క్రింద సదరు తేదీలలో క్రింద పేర్కొన్న రుణ గ్రహీతలు/సహరుణ గ్రహీతలు/తాకట్టుదారులుకు నోటీసులలో పేర్కొన్న విధంగా ఇన్సిడెంటల్ ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు తదితరములు క్రింద పేర్కొన్న సొమ్మును నోటీసులు వారికి అందిన రోజు నుంచి 60 రోజులలోగా చెల్లించమని డిమాండ్ నోటీసులు వారికి పంపబడినవి.

వారు చివరిసారిగా మాకు పేర్కొన్న చిరునామాలకు పంపిన సదరు నోటీసులు వారికి చేరకుండా మాకు తిరిగివచ్చినాయి. కావున ఈ విషయమును పబ్లిక్ నోటీసు ద్వారా తెలుపుతున్నాము.

| ఋణగ్రహీత మరియు సహాయ ఋణగ్రహీత పేరు | ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేది | స్వాధీన తేదీ | డిమాండు నోటీసులో మొత్తము (రూ.) |
|---|---|---|---|---|
| 1. శారద అవ్వరు, 2. నవ కోటేశ్వర రావు అవ్వరు | డో.నెం. 31-30-8, 9 టిఎస్. నెం. 1452, 1176, బి.నెం. 41 & 35, అల్లిపురం, డాబాగార్డెన్స్, నారాయణ స్ట్రీట్, విశాఖపట్నం - 530020, ఆస్తి యొక్క ప్రతి అణువణువు | 26.09.2018 | 09.01.2019 | రూ. 26,74,152/- 25.09.2018 తేదీన అధనంగా వడ్డీ మరియు యాధృచ్ఛిక ఖర్చు |
| | | 26.09.2018 | 09.01.2019 | రూ. 11,19,343/- 25.09.2018 తేదీన అధనంగా వడ్డీ మరియు యాధృచ్ఛిక ఖర్చు |
| | | 26.09.2018 | 09.01.2019 | రూ. 37,17,846/- 25.09.2018 తేదీన అధనంగా వడ్డీ మరియు యాధృచ్ఛిక ఖర్చు |

ప్రదేశం: వైజాగ్, తేది: 10-01-2019 సం/- అధీకృత అధికారి, రిలయన్స్ హోమ్‌ఫైనాన్స్ లిమిటెడ్



రక్షణ మంత్రిత్వ శాఖ

నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం

(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

ఇ-టెండరు ప్రకటన

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పిఐ/18-19/029**

1. ఎన్‌డి(వి) వద్ద సిఎస్ఎఫ్ఓ విభాగము కొరకు భారి ప్రకటనకై 04 నెం.లు ఎలక్ట్రానిక్ బోర్డులు కల్పన మరియు ఏర్పాటుకై ఇ- ప్రొక్యూర్‌మెంటు ద్వారా సీలు చేసిన డిజిటల్ ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా సీలు చేసిన డిజిటల్ టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,23,600/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 11 జనవరి 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 26 జనవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0178/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**

విజయభాను

సంపాదకీయం

## మనుష్య రవాణా అమానవీయ చర్య

ఆధునిక సమాజంలో కూడా మనుషుల అక్రమ రవాణా జరుగుతుండటం కలిచివేస్తున్నది. ఈ అమానవీయ చర్య నేటి సామాజిక వికృత రూపానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఎప్పటికప్పుడు మనుషుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వాలు చెబుతున్నా రోజురోజుకూ ఈ అభాగ్యుల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే మనుషుల అక్రమ రవాణాపై దక్షిణాసియా దేశాల రెండురోజుల అంతర్జాతీయ సమావేశం హైదరాబాద్‌లో గత శని, ఆదివారాల్లో జరిగింది. దేశంలోని ఇరువై ఆరు రాష్ట్రాల నుంచే గాకుండా మయన్మార్, థాయిలాండ్, బంగ్లాదేశ్, నేపాల్ లాంటి దేశాలనుంచి దాదాపు 150 మంది ప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ సమావేశం మనుషుల అక్రమ రవాణా నిరోధానికి నిర్దిష్టంగా చేపట్టాల్సిన చర్యలను ప్రభుత్వాలకు సూచించింది. నానాటికీ పెరుగుతున్న అక్రమరవాణా కేసుల పట్ల అప్రమత్తం చేయటం ఆహ్వానించదగినది. మానవ అక్రమ రవాణాపై సరిహద్దు భద్రతా దళం రూపొందించిన నివేదికలో బంగ్లా యువతుల వ్యాపార కేంద్రంగా ముంబయి, హైదరాబాద్ ఉన్నదని ధ్రువీకరించటం ఆందోళన కలిగించేదే. పడుపు వృత్తికి భారత్ అతిపెద్ద మార్కెట్‌గా మారిందన్నది ఇంకా అవమానకర విషయం. మనుషుల అక్రమ రవాణా అనగానే సాధారణంగా మహిళలను అక్రమంగా తరలించి వారిని బలవంతంగా వేశ్యావృత్తిలోకి దింపటంగానే భావిస్తున్నారు. కానీ ఇదొక్కటే కాకుండా ఇంకా మనుషుల అక్రమ రవాణా అనేకరూపాల్లో బానిసత్వానికి కొనసాగింపుగా సాగుతున్నది. పిల్లలు పెద్దలనే తేడా లేకుండా అనేక మంది అపహరించి ఏవిధమైన రక్షణలు లేని భయంకర పరిస్థితుల్లో పని చేయిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 12 లక్షల మంది అపహరణకు గురవుతున్నారు. ఇందులో నలభై శాతం చిన్నపిల్లలే ఉండటం దిగ్భ్రాంతికరం. నేరాల నమోదు జాతీయ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) లెక్కల ప్రకారం 2014లో 5,466 కేసులు నమోదైతే, 2016లో 8,132కు చేరింది. గడిచిన పదేండ్లలో దేశంలో మానవ అక్రమరవాణా పదిహేను రెట్లు పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజుకు 180 మంది బాలికలు కనిపించకుండా పోతున్నారు. గల్లంతైన బాల, బాలికల జాడ మరెప్పుడూ, ఎక్క డా దొరుకటం లేదు. ఇలా గల్లంతైన వారు ఏమవుతున్నారు, ఏ పరిస్థితుల్లో ఉంటున్నారో ఊహించుకుంటేనే కడుపు తరుక్కుపోతుంది. దేశంలో 80 లక్షల మంది బాలికలు వేశ్యావృత్తిలో మగ్గుతున్నట్లు అనేక స్వచ్ఛంద సంస్థలు తమ అధ్యయనాల ద్వారా తెలియజేస్తున్నాయి. మన దేశంలో పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, సిక్కిం, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ఈ మనుషుల శరీరాలతో అమానుష వ్యాపారం జోరుగా సాగుతున్నదని అధ్యయనాలు చెబుతున్నాయి. మరోవైపు నేపాల్, బంగ్లాదేశ్ నుంచి ఇండియాలోకి యువతుల, బాలికల తరలింపు ఐదింతలు అయిందని తాజా నివేదికలు తెలియజేస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. వివిధ రూపాల్లో కొన సాగుతున్న మనుషుల అక్రమ రవాణా మానవీయతను మంట కలిపి స్వార్థానికి పరాకాష్టగా నిలుస్తున్నది. చిన్న పిల్లలను భయంకరమైన పని పరిస్థితులుండే ఇటుక బట్టీలు, నూనె మిల్లులు, చెత్త ఏరే కంపెనీల్లో చీకటి గుహల్లో బంధించి పనిచేయిస్తున్న తీరు అనేక సందర్భాల్లో హైదరాబాద్ నగర శివార్లలోనే బయట పడింది. ఇక పేదరికాన్ని ఆసరాగా చేసుకొని సాగే దురాగతాలకు అంతేలేదు. హైదరాబాద్ పాతనగరంలో పేదరికాన్ని ఆసరాగా చేసుకుని పెళ్ళి ముసుగులో యువతులను తరలిస్తున్న అరబ్ షేక్‌ల దురాగతాలు తెలియనివికావు. బీహార్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని ఆదివాసుల పేదరికాన్ని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దుర్మార్గులు చేసే దురాగతాలకు అంతేలేదు. యువకులను తరలించి బానిసల కన్నా హీనంగా పనులు చేయించటం మొదలు, బాలికలను అక్రమంగా తరలించి వారితో అమానుష వ్యాపారం చేయిస్తున్నారు. ఇతర దేశాల నుంచి ముఖ్యంగా నేపాల్, బంగ్లా, థాయిలాండ్‌ల నుంచి అమ్మాయిల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతున్నది. గత ఏడాది హైదరాబాద్‌లో 33 మంది థాయి అమ్మాయిలను వ్యభిచార కూపాల నుంచి రక్షించిన ఘటన ఇందుకు ఉదాహరణ. ఈ నేపథ్యం లో మనుషుల అక్రమ రవాణాపై దక్షిణాసియా దేశాల అంతర్జాతీయ సదస్సు చేసిన తీర్మానాలు, సూచనలు విలువైనవి. మనుషుల అక్రమ రవాణా విషయంలో న్యాయపరమైన, చట్టపరమైన భద్రతాపరమైన విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని సూచిం చింది. మనుషుల అక్రమ రవాణాకు పాల్పడ్డవారికి ఏడాదికి మించి శిక్ష లేకపోవటంతో ఈ నేరాలకు అడ్డులేకుండాపోతున్నది.

## సిఐటియు అధ్వర్యంలో సమ్మె




అచ్యుతాపురం : కార్మిక సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో బాగంగా బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో సిఐటియు అధ్వర్యంలో కార్మికులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి ,మానవహారంగా ఏర్పడి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జి.దేముడునాయుడు రావి దేముళ్లు, కూంద్రపు సోమునాయిడు అధ్యక్షతన జరిగిన సభ లో సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు ,ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం చట్టాలను మార్పులు చేస్తున్నారన్నారు .అంగన్వాడి ,మిడ్డే మీల్ ,ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు .సెజ్ ,ఎన్ ఏ ఓ బి వంటి పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు .ఈ సమ్మెలో చెరుకు రైతు సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు ,బుద్దా రంగారావు ,పిఎసిఎస్, ఉద్యోగులు .అంగన్వాడి ,మిడ్డే మీల్ ,ఆశ వర్కర్ల,ఆటో, పరిశ్రమలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తెదేపా ధ్యేయం



విజయనగరం : ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. బుధవారం 14వ వార్డులో వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం తెలుగుదేశంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి ఎన్నో సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలను తెలియజేస్తూ ఇంకా ఏమైనా సమస్యలు వుంటే వాటిని తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డు వార్డుదర్శిని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ నాలుగేళ్లలోనే 98 శాతం మేనిఫెస్టో హామీలను అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా మున్ముందు జరగాలంటే రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి చారిత్రక అవసరమన్నారు. పట్టణాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుందన్నారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, 14వ వార్డు కౌన్సిలర్ సుంకరి విజయలక్ష్మి, పార్టీ నాయకులు సుంకరి శ్రీనివాసరావు, రామకృష్ణ పాల్గొన్నారు.పార్టీలో తిరిగితేనే పక్కా ఇల్లు? ఇదిలావుంగా పార్టీలో తిరిగిన వారికే పక్కా ఇళ్ళు మంజూరు చేస్తామని అక్కడ ఉన్న కౌన్సిలర్ సంబంధీకులు చెప్పడంతో సభ రసాభాసగా మారింది. అనర్హులకు ఇళ్ళు మంజూరుచేశారని కావలసిన వారిదగ్గర కావలసినంతా ముట్టచెబితే ఇళ్ళు మంజూరుచేశారని కొందరు స్థానికులు విమర్శించడంతో అదే మాటా మాటా పెరిగి పార్టీలో మీరు తిరిగారా? ఎప్పుడైనా మా వెనుక ఉన్నారా? మీ కెందుకు ఇళ్ళు మంజూరుచేయాలని వాగ్వివాదానికి దిగటంతో అక్కడ ఉన్న మహిళలు అవాక్కు అయ్యారు.

జాబితా పెట్టిన వారికి ఇళ్ళు వచ్చినట్టని తెలపడంతో అర్హ జాబితాలో కొందరి పేర్లు లేకపోవడంతో దరఖాస్తులు ఇచ్చినా వారు ఇష్టమెచ్చినట్టు మాట్లాడటం సరికాదని విమర్శించారు.

## వినతుల్వండి..వినకపతే చెప్పండి

చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారం కోసమే జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. పట్టణంలో 7, 14, 23, 31, 39వ వార్డులలో బుధవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ స్థానికంగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రజలముందుకు వచ్చారన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రాలను అందజేయాలని సూచించారు. మారుతున్న పరిస్థి తులను బట్టి ప్రజలకు కల్పించవలసిన పథకాలు, వనరులు వంటి విషయాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి, ప్రతీ అర్హుడికి సంక్షేమ ఫలాలను అందజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు,పింఛన్లు అందజేస్తామన్నారు.

పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు సమానంగా జరుగుతున్నా యన్నారు. అపోహలకు తావులేకుండా తాము చేస్తున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఏవేవో మాట్లాడుతున్నాయని, తాము ఇవేమీ పట్టించుకోమన్నారు. పేద ప్రజల అభివృద్ధే ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. పేదరికం, ఆర్థిక అసమానతలు లేని సమాజమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్, పట్టణపార్టీ అధ్యక్షులు డా.వి.ఎస్.ప్రసాద్, కౌన్సిలర్లు మేక అనంతలక్ష్మి, సుంకరి విజయలక్ష్మి, కెల్ల వరలక్ష్మి, కొర్నాన రాజ్యలక్ష్మి, పిల్లా పద్మావతి, రొంగలి రామారావు, కరణం విజయలక్ష్మి,, సిటి ప్లానింగ్‌ఆఫీసర్లు హరిదాసు, శోభన్‌బాబు, ఎంహెచ్‌ఓ డా.దీపక్, ఎంఇ మత్స్య రాజు, డిఇ వంశీ, ఇతరశాఖల అధికారులు,పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : చవితి ప.2.06; శతభిషం రా.తె.3.07; ఉ.వ.18.33ల 10.19. | గురువారం 10 -01 -2019

**మేషం :** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగా లలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

**వృషభం :** ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభాసమావేశాలలో పాల్గొంటారు. బంధు మిత్రలతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగు తుంది. ఆంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది.

**మిధునం :**మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సా హానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరు లతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. విందు, వేడుకలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం.

**కర్కాటకం :** కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కాన వస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

**సింహం :** ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగు తుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**కన్య :** నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్య క్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయ వాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల :** కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**వృశ్చికం :** స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

**ధనుస్సు :** చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

**మకరం :**పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

**మీనం :** మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

## విజయోత్సవ సభకు తరలివెళ్లిన ఉత్తర నియోజికవర్గ వై కా పా నాయకులు



వైస్సార్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గత కొంత కాలంగా చేస్తున్న ప్రజాసంకల్ప యాత్ర బుధవారంతో శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నియోజికవర్గలో ముగుస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విజయోత్సవ సభకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు,కార్యకర్తలు,తదితరులు. ఇచ్ఛాపురం కు కార్లుతో బారీ రాలీ గాబయలుదేరి వెళ్లారు.

# జగన్ ప్రభంజనాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదు




- యాత్ర విజయోత్సవంతో పార్టీలో రెట్టింపు ఉత్సాహం
- సమన్వయంగా పార్టీ అభివృద్ధికి కృషి చేద్దాం
- జగనన్నను సీఎం చేద్దాం
- ఉత్తర నియోజకవర్గ వైకాపా నాయకుడు చొక్కాకుల

విశాఖ సిటీః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో జగన్ ప్రభంజనాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని, ప్రజల పక్షాన నిలబడి, ప్రజల కోసం పోరాడే మగధీరుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్‌ఆర్ సీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఉత్తర నియోజకవర్గ సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకటరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఇచ్ఛాపురంలో ముగింపు సభకు ఉత్తర నియోజకవర్గం నుండి చొక్కాకుల వెంకటరావు అధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. సీతమ్మధారలోని చొక్కాకుల నివాసం వద్ద నుండి బయలుదేరారు. అనంతరం చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి మరణానంతరం అన్ని విధాలా ప్రజా సంక్షేమం మరుగున పడిందని, నేటి పాలకులు వ్యక్తిగత రాజకీయాలతో వారి వారి స్వప్రయోజనాలకోసం పాలన కొనసాగిస్తున్నారని చొక్కాకుల దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాల వలన ప్రజలు, అన్ని వర్గాల వారూ తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, వీరందరినీ స్వయంగా కలుసుకుని వారి కష్ట సుఖాలను తెలుసుకునేందుకు ప్రజా సంకల్ప యాత్ర పేరుతో జననేత జగన్‌మోహన్ రెడ్డి అలుపెరుగని బాటసారిగా ఈ యాత్రను కొనసాగించారని ఆయన తెలియజేశారు. ఇడుపులపాయ నుండి పాదయాత్రగా బయలుదేరి, రాష్ట్రం నలుమూలలా 341 రోజులుగా, 134 నియోజకవర్గాలలో, 3,648 కి.మీ. ప్రయాణం సాగిస్తూ 2,516 గ్రామాలు సందర్శిస్తూ, 124 బహిరంగ సభలు, 55 ఆత్మీయ సమ్మేళనలుతో ఇచ్చాపురంలో యాత్ర ముగించిన ఒకే ఒక్క మగధీరుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని చొక్కాకుల పేర్కొన్నారు. ఈ యాత్ర విజయోత్సవంతో పార్టీలో రెట్టింపు ఉత్సాహం కలిగిందని, ఇదేస్ఫూర్తితో మనమంతా సమన్వయంగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలును ప్రజల వద్దకు తీసుకువెళుతూ రాబోయే రోజులలో జగనన్నను సీఎం చేద్దామని పార్టీ శ్రేణులకు చొక్కాకుల పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో 39వ వార్డు వైకాపా నాయకుడు బగాది విజయకుమార్, వ్యాపార వేత్త సూరిశెట్టి లక్ష్మణ్, 38వ వార్డు గుల్లిపల్లి చంద్రమౌళి, ఎస్సీ సెల్ పార్లమెంటరీ అధ్యక్షుడు రొయ్యి వెంకట రమణ, సీనియర్ నాయకుడు మీసాల అప్పారావు, ఆదిరెడ్డి అప్పారావు, దాసరి నాయుడు, కొటకల కుమార్, సింగంపల్లి దేముడు, కోరుబిల్లి విజయ్, సారిపల్లి సంతోష్, స్వరూప్, రమణారెడ్డి, నంబాల సంజీవరెడ్డి, గుడ్ల అశోక్ రెడ్డి, వి.వి. మణికంఠ, ఉమామహేశ్వర రెడ్డి, ఉగాది రవి కుమార్, సబ్బవరపు శ్రీను, ఎస్. తిరుపతిరావు, శంకర్, రమణ, నర్సింగ్, సిటీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ కరణం కృష్ణ, పరవాడ రమణా రావు, చిన్నారావు, పాండురంగారావు, హరి, నేపాల్ శ్రీను మరియు గణేష్ ఫ్రూట్స్ అసోసియేషన్ సభ్యులు, చొక్కాకుల యువసేన సభ్యులు అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.






# అగ్రవర్ణాల రిజర్వేషన్ బిల్లు హర్షణీయం



విజయనగరం : కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషను పెంపుదలపై బ్రాహ్మణులలో ధైర్యాన్ని పెంచిందని జిల్లా బ్రహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూరెళ్ళ పరమేశ్వర్ అన్నారు. బుధవారం సంఘ కార్యలయంలో జరిగిన వేలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోది ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజర్వేషన్ బిల్లు వల్ల 8 లక్షల లోపు ఆదాయం గలవారిని వర్తించడం వల్ల యువతకు, ఉద్యోగ, ఉపాధి,పారిశ్రామిక రంగాల్లో అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అగ్రవర్ణాల్లో ఇతర కులస్థులకు కూడా మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ బ్రాహ్మణ కార్పరేషన్‌కు 500 కోట్ల రూపాయలు ప్రకటించినా మిగిలిన 290 కోట్ల రూపాయలు అందజేయలేదన్నారు. సంఘ కార్యదర్శి దార్లపూడి సత్యప్రసాద్ మాట్లాడుతూ కార్పరేషన్‌కు చట్ట బద్ధత కల్పించాలని దానికి ప్రభుత్వ కృషిచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వేదపండితులు డాక్టర్ కట్టమూరి చంద్ర శేఖర్ శర్మ, టి.వి.ఎస్.శ్రీనివాసరావు, మోతడక మురళీ కృష్ణ, సరోజ, గుంర్రాజు పంతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే ప్రధాన లక్ష్యంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు

### రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్

విశాఖపట్నం : మానవసేవే పరమావధిగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను అందిస్తుందని, అందులో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌరవ ఇఎస్ఎల్ నరసింహన్ అన్నారు. బుధవారం ఏయు కన్వెన్షన్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్‌క్రాస్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతీయ, భాషా, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికి సేవలు అందజేయడమే రెడ్‌క్రాస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో రెడ్ క్రాస్ సభ్యులుగా నమోదు చేయుటకు కృషి చేయాలన్నారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రెడ్‌క్రాస్‌లో సభ్యునిగా చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు విశ్రాంత ఐఎఎస్‌లు రేచల్ చటర్జీ, బాల సుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేవిధంగా చేస్తున్నాము జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం : ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నిరుపేదలకు అందేవిధంగా చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం గాజువాక నియోజకవర్గం 53వవార్డులో జరిగిన జన్మభూమి-మా వూరు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మున్సిపాల్టీలు, జివియంసి వార్డులలో పండగ వాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలంటే వారు తప్పనిసరిగా ప్రజా సాధికార సర్వేలో తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. దీనిద్వారా రేషన్‌కార్డులు, పెన్షన్‌లు, ఇళ్ల స్థలాలకు దరఖాస్తులను చేసుకోవల్సి వుంటుందన్నారు. లబ్ధిదారులకు కావలసిన పనిముట్లు, యూనిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలలోను తాగునీరు, సిసి, బిటిరోడ్లు, డ్రైన్‌లు, అంగన్‌వాడీ, పంచాయితీ భవనాలు, స్మశానాల నిర్మాణాలను ఉపాధిహామీ కన్వర్జెన్స్ ద్వారా చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా 53వవార్డును మోడల్ కాలనీగా స్మార్‌వార్డుగా ప్రకటిస్తున్నామన్నారు. జన్మభూమి-మా వూరు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు. గర్భిణీలకు సీమంతాలను చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, మండలాధికారులు బృందం తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అన్ని విధాలా విశాఖ డెయిరీ సాయం

గొలుగొండ : పాడి రైతులకు అన్ని విధాలా విశాఖడెయిరీ ఆదుకుంటుందని విశాఖ డెయిరీ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని అమ్మపేట గ్రామంలో విశాఖ డెయిరీలో పాలు పోసే పాడి రైతులకు సంక్రాంతి పండుగ బోనస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ సత్య నారాయణ మాట్లాడుతూ పాడి రైతులఅభ్యున్నతికి డెయిరీ ఎప్పుడు కృషి చేస్తుందన్నారు. అన్ని విధాలా పాడిరైతులను ఆదుకునేందుకు డెయిరీ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

## జన్మభూమి ద్వారా సమస్యల పరిష్కారం

నర్సీపట్నం : జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించుకోగలరని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. బుధవారం నీలంపేట గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ముందుగా అంగన్వాడీలు ఏర్పాటు చేసిన గర్భిణీల సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసరణ కార్యక్రమం జరిగింది.ఎంపిపి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు.

# చేతిలో చిల్లిగవ్వ లేదు...సంక్రాంతి సంబరాలెలా చేయాలి

- జన్మభూమి స్టాళ్లకే అప్పులు చేసి అందరికి పంచి పెట్టాము
- జీతాలైనా విడుదల చేయండి..అదనపు పనులైనా ఆపండి



నర్సీపట్నం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

నర్సీపట్నం : చేతిలో చిల్లి గవ్వ లేకుండా సంక్రాంతి సంబరాలకు పిండి వంటలు ఎలా సిద్ధం చేస్తారో ప్రభుత్వం ఆలోచిం చాలని అంగన్వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు(ఏఐటియుసి) ఎం.అప్పలరాజు ప్రశ్నించారు. బుధవారం నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు మూసేసి నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లా డుతూ జన్మభూమి స్టాళ్లకే అప్పులు చేసి అందరికి పంచి పెట్టారన్నారు. సీమంతాలు, అన్నప్రసరనలకి మరింత అదనంగా ఖర్చు అయినా భరించా రన్నారు. మళ్లీ సంక్రాంతి సంబరాల పేరుతో అంగన్వాడీలను అప్పుల ఊబిలో కూరవద్దని వేడుకున్నారు. బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించి ఆదరణ ఇవ్వాలని కోరారు. 10 రెట్లు అదనపు విధులతో సతమతమవుతున్న వీరికి కనీసం బీమా సౌకర్యం, పింఛను సౌకర్యం లేవన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎ.శోభారాణి, జి.ఆశాలత, గొలుగొండ మండలం లీడరు సత్య, వరహాలమ్మ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.మణి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల ర్యాలీ, రాస్తారోకో



ధర్నా చేస్తున్న ఆటో మోటారు కార్మికులు

యలమంచిలి రూరల్ : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం యలమంచిలిలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో మోటారు ఇతర కార్మికుల ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, మోటారు వెహికల్ చట్టం సవరణ బిల్లు 2017ను వెంటనే ఉపసంహరించాలని ట్రాన్స్‌పోర్టు కార్మికులకు కేరళా తరహా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, ఫిట్‌నెస్, రెన్యూవల్, డ్రైవింగ్ లైసెన్సు పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో, మున్సిపల్, ముఠా సంఘం నాయకులు నాగేశ్వరావు(నాగు), బి.అప్పలనాయుడు, సిహెచ్.వెంకట రమణ, దుర్గారావు, స్థానిక ఏఐటియుసి నాయకులు గుడాల సూర్యనారాయణ, వీసం రమణ, తదితరులు పాల్గొన్నారు. .

## గ్రానైట్ క్వారీ తవ్వకాలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలి



అనంతగిరి : అనంతగిరి మండలంలోని భీంపోలు పంచాయతీలోని నందకోట రెవెన్యూ పరిదిలోగల లువ్వ ఎగువు గరువు వద్దగల బోడికొండ నకు 118ఎకరములలో గ్రానైట్ క్వారీ తవ్వ కాలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు తక్రషణమే రద్దు చేయాలని లువ్వబోడికొండవద్ద భీంపోలు పంచాయతీలోని 14, గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి అందజేసితిరి. మరియు పూర్వం నుంచి గిరిజనులు సాగుచేసుకొని జీవించు చున్న ప్రభుత్వ భూమికి పట్టాలు ఇప్పించాలని కోరుతూ అనంతగిరి మండల తహసీల్దార్ వారికి వినతి పత్రం సీపీఎం నాయకులు దీసరి గంగరాజు మొసియా జ్యేష్ట వెంకటరమణ భీంపోలు తెలుగు దేశం నాయకులు పల్లశింహాచలం మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు

ప్రజల ఆవేదనను తెలుసుకొని రాష్ట్ర యస్సీ యస్టీ కమీషను సభ్యులు సీవేరి అబ్రహం గ్రానైట్ మైనింగ్ బోడి కొండను పరిశీలించి మైనింగ్ వలన గిరిజన ప్రజలు భయభ్రాంతులకు గురికావలసి వస్తుందని అని అన్నారు వీరితో పాటుగా జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు తెలుగు దేశం మండలపార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుచ్చిబాబు జన్ని అప్పారావు మార్కెట్ యార్డు కమిటీ మెంబరు దొండపర్తి పుష్పానందం మరియు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 72 వ వార్డులో జన్మభూమి - మాఊరు



సింహాచలం :72 వ వార్డు పరిధి కాపుదిబ్బ పంచాయతి ఆఫీసు ఏరియా ఇందిరాప్రియదర్శిని కల్యాణమండపం లో జన్మభూమి మాఊరు కార్యక్రమం ఘణంగా జరిగింది ఈ సందర్భంగా మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు. టీడీపీ నాయకుడు కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి అప్పలస్వామి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్య క్రమంలో నోడెల్ ఆఫీసర్ బి.భారతీదేవి టిడిఓ సింహాలు టాక్స్ కలెక్టరు నరసయ్య జన్మభూమి కమిటీ సభ్యులు యెన్ అప్పారావు లొడగల లక్ష్మీ గోపాల్ ఇతరనాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పరవాడలో ఎల్ఎల్ఆర్ మేళా ప్రారంభం

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు హాజరు



పరవాడ:మండలకేంద్రమైన పరవాడ ఎమ్‌డిఒ కార్యాలయంలో బుధవారము ఎల్ ఎల్ అర్ మేళా మీముంగిట్లో రవాణా శాఖ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు బండారు సత్య నారాయణ మూర్తి హాజరై ఆయన చేతులు మీదగా ప్రారంభించారు. అనంతరము అయన మాట్లడుతూ వాహనాలు నడిపే వారు విదిగా లైసెన్సులు తీసుకొని ప్రమాదాలు నివారణకు కృషి చేయాలని ఆయన కోరారు. పారదర్శకతో లైసెన్సులు పొందేలా ప్రభుత్వము ఈ వాదానాన్ని సులభతరం చేసిందన్నారు. అనంతరము అర్హులందరికీ ఎల్ఎల్అర్ దృవ పత్రాలును అందజేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అర్‌టి ఒఅర్.సి.హెచ్‌శ్రీనువాసురావు, జి.సత్య నారాయణ, కాశీ విశ్వనాద్, ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, జిల్లా ప్రాదేశిక సభ్యులు పైలజగన్నాదరావు, అటవీశాఖ డైరెక్టర్ మాదం శెట్టి నీలబాబు, స్పెషల్ ఆఫీసర్ విజయ్ ప్రసాద్, పరవాడ తహశీల్దార్ కె.వి.వి.శివ, ఎంపీడీవో కరుణాకుమారి, ఆర్ఇసియస్ ఎఇ శివ, మండలపార్టి ప్రెసిడెంట్ బొండాసన్నిదేముడు మండలములోగల ఎంపిటిసిలు తాజామాజీసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించండి : మంత్రి సుజయ్‌కృష్ణ



విజయనగరం ప్రజల్లో విశ్వాసం పెరిగేవిధంగా ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గనుల, భూగర్భ శాఖామాత్యులు ఆర్.వి.సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. బుధవారం జిల్లాలో రామబద్రపురం మండల కేంద్రంలో జరిగిన జన్మభూమి, మా-వూరులో ఆయన మాట్లాడుతూ ఇంటింటికి కొళాయిలు మంజూరు చేస్తున్నామని, రేషన్‌కార్డుల ఎంపిక జరుగుతున్నాదని అన్నారు. సి.సి. రోడ్లు, కాలువలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రత్యేక అధికారి , నెట్‌క్యాప్ సంస్థ వైస్‌చైర్మన్ కమలాకరరావు, తహసిల్దార్ రత్నకుమార్, ఎంపిడిఓ మురళీకృష్ణ, పంచాయితీ డిఇ శ్రీనివాస్, ఎవపిపి చింత వసుందర, స్త్రీ శిశు సంక్షేమ, గృహ నిర్మాణ, వైద్య, ఆరోగ్య, రెవిన్యూ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మంత్రి గంటా



భీమునిపట్నం : ఆనందపురం మండలం, ఆనందపురం గ్రామ పంచాయతీలో బుదవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ విజయ్ బాబు , గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు , ఏఎంసీ చె%ర్మన్ కోరాడ నాగభూషణం , మాజీ ఎం.పి.పి కోరాడ. రాజబాబు , ఎం.పి.పి చెన్నా. వరలక్ష్మి నర్సింగరావు , వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ , మండల పార్టీ అధ్యక్షులు బి ఆర్ బి నాయుడు , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి , మాజీ జడ్పీటీసీ బమ్మిడి ఉమ సూర్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ పి.అప్పారావు మాజీ సర్పంచ్లు,ఎం.పి.టి.సి లు మరియు జన్మభూమి కమిటి సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 66వవార్డు పద్మనాభనగర్‌లో కాపు సామాజిక భవనానికి శంఖుస్థాపన



గోపాలపట్నం :పశ్చిమనియోజకవర్గం 66 వ వార్డు పద్మనాభనగర్ లో శ్రీ కృష్ణ దేవరాయ కాపు తెలగ బలిజ సేవాసంఘం ఆధ్వర్యంలో 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన కాపు సామాజికభవనానికి శంఖుస్థాపన కార్యక్రమం బుధవారం చేపట్టారు .రాష్ట్రమానవవనరుల శాఖమంత్రి గంటాశ్రీనివసరావు మరియు ప్రభుత్వ విఫ్ ఎ మ్మెల్యే గణబాబు అనకపల్లి ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షులు గంర్డెడ్డి సత్య వి జె ఎఫ్ అద్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మరియు కాపు తెలగ బలిజ నాయకులు పాల్గొన్నారు.

## సమస్య వివరిద్దామంటే మైక్ లాక్కొన్నారు

రావికమతం : సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదులు, దరఖాస్తులు చేసినా పట్టించుకోవడం లేదని సమావేశంలో వివరిస్తుంటే మైక్ లాక్కొన్నారని రావికమతానికి చెందిన పలువురు యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. రావికమతం జన్మభూమి మా ఊరూఉ గ్రామసభ మంగళవారం నిర్వహించారు. రావికమతానికి చెందిన గెంజి రామరావు, పులగాయల గోవింద, బండా మణికంత, తలాటం సూరిబాబు, సోమిరెడ్డి సంతోష్, నక్కా కృష్ణమాచారి, గ్రంధి శివ, బంటుపిల్లి పూర్ణ, గంజి వంశీ తదితరులు సభలో సమస్యలు వివరించారు. రావికమతం డ్రైనేజీ అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకోవడం లేదని, గ్రంథాలయంలో సరైన కుర్చీలు లేవని, గచ్చు పలిగిపోయి ఉందని, చెరకు కాటా వద్ద రోడ్డు ధ్వంసమై ఉన్నా పట్టించుకోలేదని, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ వద్ద స్పీడు బ్రేకర్లు వేయాలని, ఆర్టీసి కాంప్లెక్స్ స్థలం ఆక్రమణలు తొలగించాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని సభలో చెప్పారు. అయితే ఇక చెప్పింది చాలు అంటూ స్థానిక నాయకులు, అధికారులు మైక్ లాక్కోవడానికి ప్రయత్నించారన్నారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దు

నాతవరం : బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ అన్నారు. మంగళవారం రాత్రి మన్యపురట్ల గ్రామంలో ఏఎస్పీ ఆదేశాల మేరకు గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో అధికంగా బాల్య వివాహాలు జరుగు తున్నా యని, ఇది చట్టరీత్య నేర మన్నారు. పిల్లలకు బాల్యవివాహాలు చేయ రాదన్నారు.



# రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతున్నది

## - రానున్నది రాజన్న రాజ్యం - (ఎంపి) సుబ్బారెడ్డి



పెద్దాపురం: రాష్ట్రంలో గల నాలుగున్నర సంవత్సరాల నుండి చంద్రబాబు రాక్షసపాలన సాగించారని, మరికొన్ని నెలల్లో రానున్నది జగన్మోహన రెడ్డి సారథ్యంలో నీతివంతమైన పాలన అని వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. పెద్దాపురంలో గల వైసిపి కార్యాలయంలో వైసిపి నియోజకవర్గ బూత్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ టిడిపి పాలన అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందని అన్నారు. ప్రత్యేక హోదా హామీ ఇచ్చి అన్యాయం చేసిందని జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు.

కాకినాడ పార్లమెంట్ కో ఆర్డినేటర్ కన్నబాబు మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో సమావేశం జరగడం వైసిపి విజయానికి జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కావడానికి నాంది కాగలదని అశాభావం వ్యక్తం చేశారు. తొలుత పెద్దాపురం వైసిపి కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు సమావేశానికి హాజరైన అతిధిలను, కార్యకర్తలను సాదరంగా వేదిక వైకి ఆహ్వానించి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చినరాజప్ప నేను పదవి కొరకు వచ్చానని అవహేళన చేస్తున్నారని చినరాజప్ప ఒక రబ్బరు స్టాంపు, ఒక డమ్మీ, ఒక బినామి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజప్పను తరిమి కొట్టడం తప్పదని, పెద్దాపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కన్నబాబు, తోట సుబ్బారావునాయుడు, పెండెం దొరబాబు, పెద్దాపురం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దుర్గ, జాన్ కూజస్, పట్టణ జిల్లా కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో జన్మభూమి – మా ఊరు

పెద్దాపురం: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం మరిడమ్మ దేవస్థానం సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు ఆధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ సూరిబాబు రాజు మాట్లాడుతూ, ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడానికి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు.

ప్రభుత్వం ఒకసారి కేటాయించిన ఇంటిని ఇతరులకు అమ్మకుండ వారే నివాసం ఉండాలని, వారి ఇంటిని అమ్మితే వారికి రానున్న రోజులలో ప్రభుత్వ పథకాలు రావని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి చినరాజప్ప ఈ నాల్గున్నర సంవత్సరాలలో అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ వసంత రాయుడు ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో రంధి సత్యనారాయణ, కురుపూడిరాజు, గోకిన ప్రభాకరరావు, విజ్జపు రాజశేఖర్, కాకినాడ రామారావు, గెడ్డం పెదకాపు, రాయవరపు వరలక్ష్మీ, ఉల్లి సత్తిబాబు, తాళాబత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్.జగన్ ప్రజాసంకల్ప యాత్ర

## విజయంపై వైసీపీ శ్రేణులు సంబరాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో వైయస్.జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర బుధవారం ముగుస్తున్న సందర్భంగా అన్నవరంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాత బస్ స్టాండు వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు.2017 నవంబర్ 6వ తేదీన చేపట్టిన పాదయాత్ర 2019 జనవరి 9వ తేదీతో పూర్తి చేసుకొని సుమారు 14 నెలలు పాటు ప్రజలతో పాటు ఉంటు పేద,బడుగు,బవహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైయస్. జగన్ నిలిచారని వైయస్‌ఆర్ కాంగ్రెసు పార్టీ నాయకులు దడాల.సతీష్, బత్తుల.రవికుమార్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్య క్షుడు తాడి.సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బిఎస్వీ.ప్రసాద్, పలివెల.కొండలరావు, అమలాపురం.సత్తిబాబు, రాజాన.రాజబాబు, ఇండుగుబల్లి.సత్తిబాబు, వి.వీరబాబు, ఉప్పాడ. సత్తిబాబు, తాటిపాక.కృష్ణ, మడికి.సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

## : ఎమ్మెల్యే పంచకర్ల



యలమంచిలి :యలమంచిలి మున్సిపాలిటీలోని 7, 8 మరియు 18వ వార్డులలో జరిగిన జరిగిన 6వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమములో యలమంచిలి శాసన సభ్యులు మరియు విశాఖ రూరల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు పాల్గొన్నారు. ఆరోగ్య శిబిరంను, పశువైద్య శిబిరంను, ఫుడ్ స్టాల్‌ను పరిశీలించి, చంద్రన్న బీమా చెక్కులను, రైతు పట్టా పాస్ బుక్‌లను, ఆదరణ - 2లో మిషన్‌లను డ్వాక్రా ఋణంలను, స్కూల్ విధ్యార్ధుల చేవ్యాస రచిన పోటీలు, ముగ్గుల పోటీలు మరియు సంస్కృతిక కార్యక్రమలను సందర్శించి, చంద్రన్న సంక్రాంతి కానుకలను, పెన్షన్‌లను పంపిణీ చేసినారు. రైతు రథం క్రింద ట్రాక్టర్‌ను పంపిణీ చేసారు. మహిళా శిశుసంక్షేమ శాఖ ద్వారా బాలమృతంను చిన్న పిల్లలకు, తల్లులకు సంజీవిని ఫుడ్ ప్యాకెట్లను గర్భిణీ స్త్రీలకు సీమంతలు, పిల్లలకు అన్నపాశన చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అప్పలరాజు, మున్సిపల్ కమిషనర్ బూకూరి ప్రసాద్‌రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, కౌన్సిలర్లు కొండూరు శ్రీనివాసరావు, యల్లపు గోపి, బొడ్డేడ చంద్రరావు, పడాల సూరిబాబు, టీడీపీ నాయకులు ఆడారి శ్రీధర్ (చిన్న), పట్టణ కార్యదర్శి పిట్ట శ్రీను, ఆడారి వెంకట్, మళ్ల కొండబాబు, ఏపీ జగన్నాథం, నాగిరెడ్డి శ్రీనివాస్, కాసుబాబు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనాధికారి దవులూరి మావగారు అస్తమం

యానాం: స్థానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు మామ పెద్దిరెడ్డి శ్రీరామమూర్తి (85) బుధవారం ఉదయం అనారోగ్యంతో అస్తమించారు. ఇటీవల ఇంట్లో నడుస్తుండగా కింద జారిపడి బలంగా గాయాలపలవ్వడంతో ఆయను కాకినాడ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్స చేయించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఆయనను యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తుండగా ఆకస్మాతుగా మృతిచెందారు. ఈ విషయం తెలిసినవెంటనే దువులూరి ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి గోపాలనగర్‌కు ఆయన స్వగృహానికి తరలించి వేలాదిమంది సమక్షంలో స్థానిక కురసంపేట టైటిల్‌లాక్ వద్ద హిందూ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. శ్రీరామమూర్తి మృతికి నాయకులు, కుటుంబ సభ్యులు ప్రజలు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పుదుచ్చేరి నుండి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## పండగల విశిష్టతను విద్యార్థులకు తెలపాలి

యానాం: భారతీయ సంస్కృతి సంప్రదాయాలు పండుగల విశిష్టతల గురించి విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా తెలియజేయాలని పుదుచ్చేరి ఆరోగ్యశ శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సూచించారు. స్థానిక కేంద్ర బాలుర పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడానికి ప్రతి ఉపాధ్యాయుడు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్షాభియానం కోఆర్డినేటర్ కమిడి ప్రభాకరరావు, పిల్లి రుద్ర రామగోపాల్, ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరుల పాల్గొన్నారు.

## నేడు రేపు విజ్ఞాన్ స్కూల్ వైజ్ఞానిక ప్రదర్శన

భీమునిపట్నం: భీమిలి మండలం తిమ్మాపురం లో గల విజ్ఞాన్ విద్యాలయంలో 10,11, లక్ష్మివారం ఈ రోజు, రేపు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అకాడమిక్ ఎక్స్ పో నిర్వహించున్నట్లు విద్యా సంస్థ ప్రతినిధులు తెలిపారు. అలాగే 11 శుక్రవారం విజ్ఞానోత్సవం నిర్వహిస్తున్నామని ఇందులో విద్యార్థిని విద్యార్దులతో సాంస్కృతిక కార్యాక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎం.పి.పి.



భీమునిపట్నం: బుదవారం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎం.పి.పి దంతులూరి గోపాల.కృష్ణరాజు మరియు సీనియర్ నాయకులు నారాయణరావు పార్టీలోకి ఆహ్వానించిన వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ విజయనగరం జిల్లా మజ్జి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, పద్మనాభం మండల అధ్యక్షులు కె.రాంబాబు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## యువభారత్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం: స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్వామి వివేకానంద156 జయంతిని పురస్కరించుకుని యువ భారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వామి వివేకానంద జీవితం-యువతకు సందేశం అనే అంశంపై ఈపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సెయింట్ ఆన్స్ హైస్కూల్,ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, స్ప్రింగ్ ఫీల్డ్ హైస్కూల్ (పద్మనాభం) తదితర స్కూల్ నుంచి విద్యార్థినీ,విద్యార్థులు సుమారు 125 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. 8,9,10చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను జూనియర్స్ విభాగంలోను,ఇంటర్ ప్రథమ,ద్వితీయ విద్యార్థినీ, విద్యార్థులను సీనియర్స్ విభాగంలోను ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజయం సాధించిన విజేతలకు ఎమ్డీఓ కార్యాలయంలో ఈనెల 12 న స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఆరోజు అందజేయనున్నట్లు కన్వీనర్ సంకురు భుక్త జోగారావు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలి



రావులపాలెం: ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే పురుడు పోసుకోవాలని డాక్టర్ యం. శివాజి తెలిపారు. బుధవారం మండల పరిధి గోపాలపురంలో డాక్టర్ యం. శివాజి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌డియస్ చైర్మన్ వానపల్లి త్రిమూర్తులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 25 మంది గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేసారు. వీరిలో నలుగురు గర్భిణీలకు అత్యంత ఆవశ్యకత కలిగిన సేవలు అవసరమని గుర్తించారు. గోపాలపురంకు చెందిన అన్నపూర్ణ దేవి కమిటీ దాతృత్వంతో గర్భిణీ స్త్రీలకు పులిహోర, బిస్కెట్లు పంపిణీ చేసారు. ఈ వైద్య సేవలో హెల్త్ ఎడ్యుకేటర్ కొవ్వూరి ప్రభాకరరెడ్డి, పర్యవేక్షకులు రుద్రరాజు, ఝాన్సీ, ఏఎన్ఎమ్ అనసూయ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# భీమిలిలో జన్మభూమి



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతీష్టాత్మకముగా చేపడుతున్న జన్మభూమి - మాఊరు కార్యక్రమం భీమిలి డివిజన్ 25వ వార్డు, నమ్మివానిపేట ఎం.ఇ.స్కూల్‌లో బుదవారం భీమిలి జోనల్ కార్యాలయం ఏ.సి.పి. హరిబాబు అధ్యక్షతన జరిగింది. భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ లోటు బడ్జెట్‌తో పరిపాలన సాగించినప్పటికి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడ రాజీ పడకుండా అందుతున్నాయని. అందుకే రాష్ట్రం దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అతి తక్కువ కాలంలో అభివృద్ధి చెందిందని ఈరోజు జన్మభూమి జరుగుతున్న25వ వార్డులో ఇప్పటివరకు కోటి 37 లక్షలు రూపాయల విలువగల అభివృద్ధి పనులు జరిగాయని, ఈ వార్డులో వితంతు, వృద్దాప్య, దివ్యాశీగులు మరియు ఒంటరి మహిళలకు కలిపి మొత్తం 200 మందికి పైగా ఎన్.టి.ఆర్ భరోసా క్రింద ఫింఛన్లు ఇవ్వడం జరుగుతుందని , అంతేకాకుండా 100 కు పైగా ఎన్.టి.ఆర్ హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ సిబ్బంది డి.ఇ.సుధాకర్, టి.పి ఆర్ ఓ శ్రీనివాస్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రమణ, 25వ వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు బర్ల రాయలు, బర్ల సూర్యనారాయణ, నమ్మి శ్రీరామ్, ముగడ సురేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటపల్లి యోగీశ్వరావు, గిడుతూరి శ్రీనివాసరావు, మారోజు సంజీవకుమార్, గూడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి స్కూల్ కమిటీలు బాధ్యత వహించాలి

## నిరుద్యోగ టీచర్లు డిమాండ్

యానాం: వివిధ పాఠశాలలోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గిపోకుండా ఉండటానికి స్కూల్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు, బాధ్యత వహించాలని నిరుద్యోగ టీచర్లు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు వారు కృషిచేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఆ విధానాన్ని యానాంలో అమలుచేయకపోవడం వలన పేదలందరూ ఉన్నతవర్గాలతో పోటీపడి కార్పోరేట్ పాఠశాలవైపు మొగ్గుచూపుతున్నారని దీనికి విద్యాశాఖ అధికారులే కారణం అన్నారు. సరైన విధివిధానాలతో ముందుకు వెళ్ళక పోవడంవలన పాఠశాలలో విద్యార్థులు ప్రవేశం లేకపోవడం జరుగుతుందన్నారు. ఈ పరిస్థితి వలన పుదుచ్చేరి ప్రభుత్వం పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీచేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడానికి పిల్లలు కొరత సాకుగా చూపిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు కట్టి జాయింన్ చేస్తున్న వారు వార్షికాదాయాన్ని పరిగణంలోక తీసుకొని ఎరుపురేషన్ కార్డులను పసుపు రేషన్ కార్డుగా మారిస్తే ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను జాయిన్‌చేసే అవకాశం ఉండదన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టిసారించి జూలై నెలలో స్కూల్ పునర్‌ప్రవేశం నాటికి చర్యలు చేపట్టాలని నిరుద్యోగ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామికి మంత్రి మల్లాడి క్రిష్ణారావుకు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# భీమా పంపిణి



భీమునిపట్నం: భీమిలి డివిజన్ 14వ వార్డు రాయప్పాలెంలో మరణించిన పూతి గురప్ప (48)కి రాష్ట్ర ప్రభుత్వం నుండి చంద్రన్న బీమాపథకశే ద్వారా 2లక్షల రూపాయలు మంజూరు చేయడం అయింది. ఇతని భార్య మరియు నామిని అయినటువంటి పూతి గున్నకి ముందస్తుగా 5,000/-లు తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు, చంద్రన్న బీమామిత్ర పోతిన వెంకట లక్ష్మిలు అందజేసారు మిగిలిన 1లక్ష 95వేల రూపాయలు నామిని బ్యాంకు ఖాతాలో 15 రోజులలో జమ అవుతాయని గంటా నూకరాజు తెలియజేసిరి.

ఈ సందర్భంగా డివిజన్ అద్యక్షు లు గంటా నూకరాజు మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, చంద్రన్మ బీమా, చంద్రన్న పెళ్లి కానుక, నిరుద్యోగభృతి, 50సంవత్సరాలుకె మత్స్యకారులకు పింఛన్లు, ఒంటరి మహిళా పింఛన్లు, అదేవిధముగా వితంతు, దివ్యాశీగుల పింఛన్లు, వృద్దాప్య పింఛన్లుతో పాటు వందకు పైగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లాన నూకరాజు, గండి రాజు, డెక్కతి సూర్యనారాయణ, గిడుతూరి శ్రీనివాసరావు, పెంటపల్లి యోగీశ్వరావు, గూడుపు రాజు, ఊళ్ళ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల పంపిణీ



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం బలుసుతిప్ప గ్రామంలో అగ్నిప్రమాద బాధితులకు కువైట్ ఎన్ ఆర్ఐ అగ్నికుల క్షత్రియ సేవ సంఘం మరియు కోనసీమ అగ్నికుల క్షత్రియ యువత వైదాడి పాండు రంగారావు, తారడా శివ, వైదాడి నూకరాజు, మూదే రాము, బొమ్మిడీ శేఖర్, మోక సాయి, మహేష్, అద్యరంలో బుధవారం మంచాలు, నిత్యావసర సరుకులు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లాడి రాజేంద్రప్రసాద్ బాలుసుతిప్ప ఎంపిటిసి తిరుమని వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో రాష్ట్ర ప్రజలను ఆదుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

డ్వాక్రా అక్కా చెల్లెమ్మలు.. ఉద్యోగం రాక నిరాశలో ఉన్న యువతను పాదయాత్రలో కలిసానని, వారి గోడును విన్నానని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరిని కదిలిస్తే.. చంద్రబాబు పాలనపై ఏమంటున్నారో తెలుసా.. చంద్రబాబును నమ్మం అంటున్నారు అని వైఎస్ జగన్ తన పాదయాత్ర అనుభవాలను పంచుకున్నారు. ఇంకా ఈ సభలో ఆయన ఏమన్నారంటే..

**ఇంత ఊహించలేదు..**

ఇడుపులపాయలో తొలి అడుగువేసినప్పుడు ఇన్ని వేల కిలోమీటర్ల పాదయాత్ర ఉంటుందని, ఇన్ని కోట్ల మంది ప్రజాభిమానం లభిస్తుందని ఊహించలేదు. నడిచింది నేనైనా.. నడిపించింది మీరూ(ప్రజలనుద్దేశించి).. పైనున్న ఆ దేవుడు. నాన్నగారి ఆశీస్సుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. రికార్డు స్థాయిలో పాదయాత్ర విజవంతమైందంటే.. మీ ఆశీస్సులేనని నిస్సంకోచంగా చెబుతాను. ఎంత దూరం నడిచామన్నది ముఖ్యం కాదు.. ఎంత మందిని కలిసి భరోసా ఇచ్చామన్నదే ముఖ్యం. నాలుగున్నరేళ్ల చంద్రబాబు పరిపాలనలో రాష్ట్ర విభజన నష్టం ఒక వైపు.. చంద్రబాబు దోపిడీ మరోవైపు. రుణమాఫీ అంటూ చంద్రబాబు చేసిన మోసం ఒక వంకా.. నానాటికి పెరుగుతున్న నిరుద్యోగం. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మోసగించిన చంద్రబాబు నైజం మరోవంక. ఎన్నికల్లో గెలవడానికి చంద్రబాబు చేసిన వాగ్ధానాలు. ఆ 600 హామీలు





మోసం చేసిన విధానం. ఇవన్నీ చూస్తే గుండె మండుతోంది. పిల్లలను అవిటిగా

మార్చి అడుక్కునే వారికి.. ప్రజలు కష్టాల్లో ఉన్నా.. విపరీతంగా దోచుకుంటున్న చంద్రబాబుకు ఏమైనా తేడా ఉందా? అని అడుగుతున్నా? ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు సాగిన పాదయాత్ర విషయాలు చెబుతా..

**అనంతపురం రైతు శివన్న..**

అనంతపురంలో శివన్న అనే రైతు నన్ను కలిశాడు.. రెయిన్ గన్‌ల గురించి కంటికి కట్టినట్లు చెప్పాడు. వ్యవసాయం ఎలా కుదేలైందో.. లక్షమంది ఎలా వలుస వెళ్తున్నారో వివరించాడు. 90వేల అప్పు చేసి తన పొలంలో వేరుశనగ పంట వేశానని చెప్పాడు. పంట ఎలా ఉందని అడిగితే.. ఇంకేముందన్నా.. బాబుతో కరువు కలిసొచ్చిందన్నా..అని చెప్పాడు. అనంతపురం పర్యటనకు చంద్రబాబు వచ్చినప్పుడు సాయం అడిగామని, దీనికి ఆయన అయ్యో కరువా? నాకు అధికారులు చెప్పనేలేదని వారిని తిట్టాడని చెప్పాడు. రెయిన్‌గన్‌ల ద్వారా పంటను కాపాడుతానన్నారు. ఆ తర్వాత ఏమైందన్నా.. చంద్రబాబు వచ్చి ఆ రైన్ గన్ ప్రారంభి.. అలా అలా నాలుగు నీళ్లు చల్లి ఫొటోలకు ఫోజులిచ్చాడు. అనంతరం ఆయన వెళ్లిపోయాడన్నా.. ఆ సాయంత్రమే అధికారులు వచ్చి రెయిన్ గన్ పట్టుకుపోయారని .. శివన్నా.. చంద్రబాబుతో దిగిన ఫొటోలు.. పేపర్ కట్టింగ్‌లు పట్టుకొని నాకు చూపించాడు. ఐదు ఎకరాల్లో వేరుశనగ పంట వేస్తే బస్తా రాలేదన్నా.. ఇప్పుడు ఈ అప్పు తీర్చడానికి వడియాలు అమ్ముకుంటున్నా అని తెలిపాడు. ఇక ఈ విషయంపై బహిరంగ సభలో మాట్లాడుతానని మైక్ అందుకొని.. క్రిందటి సారి చంద్రబాబుకు ఓటేసా.. మనకు చంద్రబాబు సావాసం వద్దబ్బా అని పిలుపునిచ్చాడు. రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే.. చంద్రబాబు మాత్రం జాతీయ రాజకీయాలని కొత్త డ్రామా మొదలుపెడుతాడు. బెంగళూరుకు వెళ్లి కుమార స్వామితో కాఫీ తాగుతాడు. పక్కనే ఉన్న అనంతపురం రైతన్నను మాత్రం పట్టించుకోడు. మరుసటి రోజు చెన్నైకి వెళ్లి స్టాలిన్‌తో కలిసి ఇడ్లీ సాంబార్ తింటాడు. కానీ పక్కనే ఉన్న సొంత జిల్లా చిత్తూరు రైతులను పట్టించుకోడు. ప్రభుత్వ సొమ్మే కదా అని ప్రైవేట్ విమానంలో కోల్‌కతాకు వెళ్లి మమతాబెనర్జీతో చికెన్ తింటాడు. కానీ ప్రజల సమస్యలు పట్టించుకోడు.

**నమ్మం అంటే నమ్మం బాబు..**

రాష్ట్రంలో పంటలు దిగుబడి చూస్తే గుండెతరుక్కుపోతుంది. దివంగత నేత వైఎస్సార్ హయాంలో సాగు విస్తీర్ణం 42.70 లక్షల హెక్టార్లు ఉంటే.. చంద్రబాబు హయాంలో 40 లక్షల హెక్టార్లకు పడిపోయింది. కానీ ఈ పెద్ద మనషీ నదుల అనుసంధానం అంటాడు. దేశంలోనే వ్యవసాయంలో మనరాష్ట్రమే నెంబర్ వన్ అంటాడు. అందుకే చంద్రబాబు నాయుడి ప్రజలు నమ్మం అంటే నమ్మం బాబు అంటున్నారు. నాబార్డ్ నివేదిక ప్రకారం వ్యవసాయం నెలవారీగా సగటున వస్తున్న ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగున 28 స్థానంలో ఉంది. చంద్రబాబు రైతు రుణమాఫీ మోసం వల్లే రైతులు దారుణంగా నష్టపోయారు. రైతు రుణమాఫీ కనీసం వారి వడ్డీలకు కూడా సరిపోలేదు. వడ్డీ లేకుండా బ్యాంకులు రైతులకు రుణాలిచ్చేవి. ఆ వడ్డీని ప్రభుత్వాలు కట్టేవి. కానీ చంద్రబాబు దీన్ని పూర్తిగా మరిచిపోయారు. దీంతో రైతులంతా చంద్రబాబును నమ్మం అంటున్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో ఏ పంటకైనా గిట్టుబాటు ధర వచ్చిందా అడుగుతున్నా? (రాలేదు ప్రజల నుంచి సమాధానం.)

**దళారీ వ్యవస్థకు కెప్టెన్..**

హెరిటేజ్ కోసం చంద్రబాబు దళారీ వ్యవస్థకు కెప్టెన్ అయ్యాడు. హెరిటేజ్ లాభాల కోసం రైతుల దగ్గర నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని ప్యాక్ చేసి రెండింతల రేట్లకు అమ్ముతున్నారు. ధాన్యానికి కనీస మద్దతు ధర లేదు. ఉద్దానం, పలాసలో జీడిపప్పు చాలా ఫేమస్. ఈ జీడిపప్పును ఇక్కడి రైతులు కేజీ రూ.600కు అమ్ముకోలేని పరిస్థితి. కానీ చంద్రబాబు హెరిటేజ్‌లో కేజీ రూ.1100లకు అమ్ముతున్నారు. ఇలా రైతులను మోసం చేస్తున్నాడు కాబట్టి వారంతా చంద్రబాబు నమ్మం అంటున్నారు. విశాఖ జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో డ్వాక్రా రుణాలు చెల్లించలేదని మహిళలను కోర్టు మెట్లు ఎక్కించారు. డ్వాక్రా సంఘాల మహిళలపై బ్యాంకు సిబ్బందులు దాడులు చేస్తున్నారు. వడ్డీలు కట్టేందుకు తాళిబొట్లు తాకట్టు పెట్టే పరిస్థితి ఏర్పడింది. 2016 నుంచి డ్వాక్రా సంఘాల వడ్డీలను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది.

**ఉద్యోగాలు లేవు.. నిరుద్యోగ భృతి లేదు..**

చంద్రబాబు హయాంలో ఉద్యోగాలు లేవు.. నిరుద్యోగ భృతి లేదు. నిరాశలో నిరుద్యోగ యువత ఉన్నారు. బాబు వచ్చాడు కానీ జాబు రాలేదని, నిరుద్యోగులు నన్ను కలిశారు. బాబు వచ్చాడు.. 30 వేల ఆదర్శ రైతుల ఉద్యోగాలు గోవిందా..? గోపాలమిత్ర ఉద్యోగాలు గోవిందా.. ఆయుష్ పనిచేస్తున్న అక్కా చెల్లెమ్మల ఉద్యోగాలు గోవిందా.. సాక్షర భారత్‌లో పనిచేస్తున్న 30వేల మంది ఉద్యోగాలు గోవిందా.. మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న 85 వేల మంది ఉద్యోగాలు గోవిందా.. విభజన సమయానికి లక్షా 42 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఈ నాలుగేళ్లలో మెర 90వేలు ఖాళీ అయ్యాయి. మొత్తం సుమారు 2 లక్షల 20వేల ఉద్యోగాల్లో ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదు. చంద్రబాబు మాత్రం 40 లక్షల ఉద్యోగాలు వచ్చాయని ప్రచారం చేస్తున్నారు. రాయితీలు ఇవ్వకపోవడంతో పరిశ్రమలు మూతపడుతున్నాయి.

**ఫీజులు కట్టలేక ఆత్మహత్య..**

చంద్రబాబు తన బినామీల కోసం విద్యారంగాన్ని నాశనం చేశారు. 6వేల పాఠశాలలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను మూసించేశారు. మధ్యాహ్న భోజన పథకానికి 6 నెలలుగా బిల్లులు చెల్లించని దుస్థితి. నెల్లూరు జిల్లా కలిగిరి మండలంలో గోపాల్ అనే వ్యక్తి కలిశాడు. తన కొడుకు ఇంజనీరింగ్ చదువుతున్నాడని, కట్టాల్సిన ఫీజు లక్ష ఉండగా.. రీయింబర్స్ మెంట్ 30 వేలు ఇచ్చాడన్నా అని ఆవేదన చెందాడు. తొలి ఏడాది అప్పు చేసి రూ. 70వేలు ఫీజు కట్టానన్నాడు. ఫీజులు కట్టలేకపోతున్నానని తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పాడు. చంద్రబాబు హయాంలో ఫీజులు కట్టలేక చదువులు మానేస్తున్నారు.

**పేదవాడికి వైద్యం అందడం లేదు..**

చంద్రబాబు పాలనలో పేదవాడికి వైద్యం అందడం లేదు. ఉద్దానంలో 4 వేల మంది కిడ్నీ బాధితులుంటే.. కేవలం 1400 మందికి మాత్రమే సాయం చేస్తున్నారు. 370 మందికి మాత్రమే పెన్షన్లు అందుతున్నాయి. డయాలసిస్ పేషెంట్‌లకు ముష్టి వేసినట్లు రూ. 2500 మాత్రమే ఇస్తున్నారు. విజయనగరం జిల్లా గరివిడి మండలంలో ఓ ఘటన నాకు ఎదురైంది. గర్భిణీ పురిటి నొప్పులు వస్తున్నాయని ఫోన్ చేస్తే.. టైర్ పంక్షర్ అయిందని 108 సిబ్బంది చెప్పారు. అంబులెన్స్‌లు లేక మెంటాడలో బస్సులో ప్రసవించింది. ఇంత దారుణమైన పరిస్థితి రాష్ట్రంలో ఉంది.

**గ్రామాల్లో మాఫియా..**

గ్రామాల్లో జన్మభూమి కమిటీల పేరుతో మాఫియా ఏర్పాటు చేశారు. రేషన్ కార్డు, ఇల్లు సహా చివరకు మరుగుదొడ్లు కావాలన్నా లంచం ఇవ్వాల్సిన పరిస్థితి. ఏదైనా మంజూరు చేయాలంటే మీరు ఏ పార్టీ వారని అడుగుతున్నారు. శ్రీకాకుళం జిల్లా పొందురులో పెన్షన్ కోసం వృద్ధులు కోర్టుకెళ్లిన పరిస్థితి. గ్రామ స్వరాజ్యం లేని జన్మభూమి కమిటీలను నడుపుతున్నారు. ఇసుక నుంచి మట్టి వరకు అన్నింటిలోను దోపిడియే ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి చంద్రబాబులోభయం పట్టుకుంది. ఆదరణ-2 అంటూ కొత్తనాటాకాలకు తెరలేపుతున్నారు. 23 మంది ఎమ్మెల్యేలను సంతలో పశువులను కొన్నట్లు కొన్నారు.

**మీ బిడ్డకు తోడుగా ఉండండి..**

ఒక్కసారి అధికారంలోకి వస్తే 30 ఏళ్ళు పాలించాలన్నది నాకున్న సంకల్పం. నా పాలన చూసి.. నాన్న ఫోటోతోపాటు నా ఫోటో కూడా ప్రతి ఇంట్లో ఉండాలన్నది నా ఆశ . నవరత్నాలను ప్రతి ఇంటికీ చేర్చండి. నవరత్నాల మేలును ప్రతి ఒక్కరికీ చెప్పండి. అవి జనంలోకి తీసుకెళితే.. చంద్రబాబు నాయుడు ఎంత డబ్బులిచ్చినా.. ఓటు వేయరు. ఆరు నెలలు కలిసి ఉంటే. వారు వీరు.. వీరు వారవుతారు. ఈ 14 నెలలు పేదవాడితోనే ఉన్నాను. వారి కష్టాలు వింటూనే.. వారికి భరోసా ఇస్తూనే నడిచాను. ప్రతి పేద వాడికి మంచి చేయాలనే తపన ఉంది. చెడిపోయిన రాజకీయ వ్యవస్థను బాగు చేసేందుకు బయలుదేరిన మీ బిడ్డకు తోడుగా ఉండమని, ఆశీర్వదించమని కోరుతున్నాను. ప్రజా సంకల్ప యాత్ర ఇంతటితో ముగుస్తున్నా.. పోరాటం ఇంకా కొనసాగుతూనే ఉంటుంది. ఎన్నికలకు మూడు నెలల సమయం ఉంది. జరిగే యుద్ధం ఒక్క నారాసురుడితో మాత్రమే కాదు. ఈ నారాసురుడికి ఎల్లో మీడియా ఉంది. జిత్తులు మారి ఈ మాయావి చంద్రబాబు పొత్తులు, ఎత్తులను, అన్యాయాలను జయించేందుకు మీరంతా తోడుగా ఉండాలి.

అని వైఎస్ జగన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి రాగానే నవరత్నాలతో ప్రతిఒక్కరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఈ చారిత్రక ఘట్టానికి సాక్షిగా ఇచ్ఛాపురంలో వైఎస్ జగన్ విజయసంకల్పస్థూపం (పైలాన్)ను ఆవిష్కరించారు.

# రివ్యూ: యన్.టి.ఆర్ -కథానాయకుడు



ఎన్టీఆర్ కేవలం తెలుగు వారి అభిమాన నటుడు మాత్రమే కాదు. తెలుగు ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసి సగర్వంగా తలెత్తుకునేలా చేసిన మహోన్నత నాయకుడు. వెండితెరపై జానపద, పౌరాణిక, సాంఘిక... ఇలా జోనర్ ఏదైనా తనదైన నటనతో చెరగని ముద్రవేసిన గొప్ప నటుడు. ఆయన పోషించినన్ని పౌరాణిక పాత్రలు మరో నటుడు చేయలేదంటే అతిశయోక్తి కాదు. తెలుగు సినిమా చరిత్రలో ఆయన పేజీలు సువర్ణాక్షరాలతో లిఖించదగనవి అనడంలో ఎలాంటి సందేహం లేదు. సినీ ప్రస్థానంలో ఎలాంటి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారో ఆ తర్వాత తెలుగుదేశం పార్టీని స్థాపించి, ముఖ్య మంత్రి స్థాయికి ఎదిగిన తీరును ఎవరూ మర్చిపోలేరు. మరి అలాంటి ఎన్టీఆర్ జీవిత చరిత్రను వెండితెరపై ఆవిష్కరించిన ప్రయత్నమే ఇది. ఆయన తనయుడు నందమూరి బాలక ృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన యన్.టి.ఆర్ బయోపిక్ మొదటి భాగం కథానాయకుడు ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ చిత్రం ఎలా ఉంది? ఎన్టీఆర్‌గా బాలక ృష్ణ ఎలా మెప్పించారు. బసవతారకం పాత్రలో విద్యాబాలన్ నటన ఎలా ఉంది? ఎన్టీఆర్ సినీ ప్రస్థానం ఎలా సాగింది?

కథేంటంటే: ఎన్టీఆర్ జీవితం తెరిచిన పుస్తకం. దాని గురించి అభిమానులకు, తెలుగు సినీ ప్రేక్షకులకు తెలియనిది ఏమీ లేదు. ఎన్టీఆర్ సినీ నేపథ్యం గురించి అందరికీ తెలిసిందే. అయితే, ఆయన కుటుంబానికి ఎంత విలువ ఇస్తారు. ముఖ్యంగా బసవతారకమ్మకు ఆయన ఎంత ప్రాధాన్యం ఇస్తారన్నది ఎవరికీ తెలియదు. ఆ విశేషాలన్నీ యన్.టి.ఆర్: కథానాయకుడులో చూస్తాం. ఒక రకంగా ఇది ఎన్టీఆర్ కథ అనడం కన్నా బసవతారకం కథ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె కోణంలో నుంచి ఈ కథ మొదలైంది. ఆ కోణంలోనే ఈ కథ సాగుతుంది. బసవతారకం(విద్యాబాలన్) క్యాన్సర్‌తో బాధపడుతూ ఉంటుంది. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి హరిక ృష్ణ(కల్యాణ్‌రామ్) తీవ్ర ఆందోళనకు గురవుతూ కనిపించడంతో సినిమా ప్రారంభమవుతుంది. అప్పుడు చికిత్స తీసుకుంటున్న బసవతారకం ఎన్టీఆర్ ఆల్బమ్‌ను తిరగేస్తూ ఉండటంతో యన్.టి.ఆర్. అసలు కథ మొదలవుతుంది. ఎన్టీఆర్(బాలక ృష్ణ) ఎలా ఎదిగారు? సినిమాలపై వ్యామోహం ఎందుకు పెరిగింది? సినిమాల్లో ఎలా రాణించాడు? ఒక సాధారణ రైతు బిడ్డ గొప్ప స్టార్‌గా ఒక్కో అడుగు వేసుకుంటూ ఎలా వెళ్లాడన్నది కథ. ఎన్టీఆర్ ప్రస్థానంతో మొదలైన చిత్రం.. ఎన్టీఆర్ తెలుగుదేశం ప్రకటనతో ముగుస్తుంది. మరి తండ్రి పాత్రలో బాలక ృష్ణ ఎలా మెప్పించారు. బసవతారకంగా విద్యాబాలన్ ఎలాంటి నటన కనబరిచింది. తెలుగువారి అభిమాన నటుడు ఎన్టీఆర్ సినీ జీవితం ఎలా సాగిందో తెలియాలంటే ఈ చిత్రం చూడాల్సిందే!

ఎలా ఉందంటే: ఎన్టీఆర్ చరిత్రను సినిమా తీయాలన్నది ఒక గొప్ప ఆలోచన. దానికి తగిన నటీనటులు సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు దొరికారు. ఎన్టీఆర్ జీవితంలో ఏం చూడాలనుకుంటున్నారో.. ఏం తెలుసుకోవాలనుకుంటారో.. అవన్నీ తెరపై చూపించాడు దర్శకుడు. ఎన్టీఆర్ సినిమా రంగ ప్రవేశం చేసిన తర్వాత ఆయన పోషించిన పాత్రలన్నీ ప్రతి ఐదు నిమిషాలకోసారి మనకు దర్శనమిస్తాయి. అదంతా పండగలా ఉంటుంది. ఆయా పాత్రల్లో బాలక ృష్ణ అభిమానులను అలరిస్తారు. దర్శకుడు ఈ సినిమాలో ఎమోషనల్ సన్నివేశాలపై ఎక్కువ ద ృష్టిపెట్టాడు. ఎన్టీఆర్-బసవతారకం మధ్య ఉన్న అనుబంధం చూసి ఆశ్చర్యపోతారు. ఒక భర్త.. భార్యకు ఇంతలా ప్రాధాన్యం ఇస్తారా? అనిపిస్తుంది. ఎన్టీఆర్ జీవితంలో చోటు చేసుకున్న ప్రతి మలుపు కళ్లకు కట్టినట్టు చూపించాడు దర్శకుడు. మనదేశం, రైతుబిడ్డ చిత్రాల్లో ఎన్టీఆర్‌కు ఎలా అవకాశం వచ్చింది? తోటరాముడి పాత్ర ఎలా దక్కింది. క ృష్ణుడిగా ఎన్టీఆర్ కనిపించినప్పుడు ఎదురైన సంఘటనలను దర్శకుడు చాలా చక్కగా చూపించాడు. కొన్ని సన్నివేశాలు రోమాలు నిక్కబొడిచేలా ఉంటాయి. కుటుంబమా? సినిమానా? ఏది ముఖ్యం అంటే 'నాకు సినిమానే ముఖ్యమ'ని ప్రారంభ సన్నివేశాల్లో ఎందుకు ఎన్టీఆర్ చెప్పారనే దానికి సమాధానం విరామానికి ముందు తెలుస్తుంది. తనయుడు చావుబతుకుల్లో ఉన్నా సరే నిర్మాత నష్టపోకూడదన్న ఉద్దేశంతో షూటింగ్‌కు వచ్చిన ఒక మహానటుడిని తెరపై చూస్తాం. ఎన్టీఆర్ రాజకీయాల్లో ఎందుకు రావాలని అనుకుంటున్నాడు.. అందుకు ప్రేరేపించిన అంశాలు ఏంటి? కథానాయకుడి జీవితం నుంచి రాజకీయ నాయకుడిగా ఎలా ఎదగాలనుకున్నాడది ప్రీక్లైమాక్స్‌లో కనిపిస్తుంది. దివిసీమ ఉప్పెన నేపథ్యాన్ని కళ్లకు కట్టినట్లు, గుండెలను మెలి తిప్పేలా చూపించాడు దర్శకుడు. అభిమానులకు తెలిసిన విషయాలు, తెలియని విషయాలు అత్యంత నాటకీయంగా, సహజంగా దర్శకుడు తెరపైకి తీసుకొచ్చాడు.

ఎవరెలా చేశారంటే: ఎన్టీఆర్ జీవిత చరిత్రను తెరపై చూపించడం అనుకున్నంత సులభం కాదు. ఎందుకంటే ప్రతి పాత్రకు ఒక ఔచిత్యం ఉంది. దానికి తగిన నటీనటులను ఎంచుకోవాలి. ఆ విషయంలో దర్శకుడు క్రిష్, అతని బ ృందం నూటికి నూరుపాళ్లు విజయం సాధించింది. ప్రతి పాత్రా పోత పోసినట్లే అనిపిస్తుంది. చాలా పాత్రలు కేవలం ఒక్క సన్నివేశానికి మాత్రమే పరిమితమైనవే. అయినా, అలాంటి సన్నివేశాలు కూడా రక్తికట్టాయి. ఎన్టీఆర్‌గా బాలక ృష్ణ.. ఎన్నో విభిన్న గెటప్పుల్లో కనిపించారు. ప్రతి రూపానికి ఒక ప్రత్యేకత ఉంది. ముఖ్యంగా క ృష్ణుడు, వెంకటేశ్వరస్వామి పాత్రల్లో బాలక ృష్ణని చూడటం అభిమానులకు నిజంగా పండగలా ఉంటుంది. ఎన్టీఆర్ యువకుడిగా ఉన్న సమయంలో బాలక ృష్ణ కనిపించిన సన్నివేశాలు అంతగా అతకలేదేమో అనిపిస్తుంది. బాలక ృష్ణ వయసు రీత్యా ఆ ఇబ్బంది ఉండేదే! ఒక వేళ ఆ పాత్రలు మరొకరు చేసి ఉంటే, అభిమానులు ఎలా తీసుకుంటారోనన్న భయంతో చిత్ర బ ృందం రిస్క్ చేయలేదేమో! బసవతారకంగా విద్యాబాలన్ ఈ సినిమాకు ప్రాణం పోశారు. ఆమెను ఎంచుకోవడమే ఈ సినిమాకు ప్రధాన బలం. ఎందుకంటే ఇది బసవతారకం కథ కాబట్టి. ఈ పాత్ర తర్వాత అభిమానులను





ఎక్కువగా ఆకట్టుకునేది అక్కినేని నాగేశ్వరరావు పాత్ర. అక్కినేనిగా సుమంత్ చాలా చక్కగా కనిపించారు. కొన్ని సన్నివేశాల్లో నిజంగా ఏయన్నారేమోననిపించినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఎన్టీఆర్-ఏయన్నార్‌ల అనుబంధాన్ని కూడా తెరపై అందంగా ఆవిష్కరించారు. ఒక రకంగా ఏయన్నార్ బయోపిక్‌లా కూడా అనిపిస్తుంది. సినిమాలో ఎక్కువ సన్నివేశాల్లో కనిపించే మరో ముఖ్యమైన పాత్ర త్రివిక్రమరావు. ఆ పాత్రలో దగ్గుబాటి రాజా చక్కగా నటించారు. చంద్రబాబుగా రానా పాత్ర చివరిలో తళుక్కున మెరుస్తుంది. ద్వితీయార్థానికి ఆ పాత్ర ఆయువుపట్టు అని అప్పుడే తెలిసిపోతుంది. పేరున్న నటీనటులందరూ చిన్న చిన్న పాత్రల్లో మెరిసి, ఆ పాత్రల విశిష్టతను పెంచారు.

సాంకేతికంగా... ఈ సినిమా అత్యున్నతంగా ఉంటుంది. దర్శకుడు క్రిష్ ప్రతిభను మెచ్చుకోక తప్పదు. అభిమానులకు ఏం కావాలో అవన్నీ చూపించగలిగారు. ఎన్టీఆర్ చరిత్ర ఒక పాఠంలా మిగిలిపోయేలా ఈ సినిమా ఉంటుంది.

# శాస్త్రీయ ఆవిష్కరణలతో సమాజాన్ని ప్రభావితం చేయండి














**మొదటి పేజీ తరువాయి :**

తనకు సవాళ్లు విసిరిన సమాజం దీనికి కారణమన్నారు. ఐఐటిలో చేరిన నాటి నుంచి తన జీవితం ఇక వెనక్కి తిరిగి చూడలేదన్నారు. తాను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి ఇంటర్ వరకు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యశించానన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లా గ్రామీణ ప్రాంతం కొల్లాపూర్‌లో జన్మించానన్నారు. విద్యతోనే మంచి ఉద్యోగం, మెరుగైన జీవితాన్ని తాను పొందానన్నారు.

భారతీయ విద్యావ్యవస్థ సమూళ మార్పులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. చదవడం నుంచి నేర్చుకునే దిశగా సాగాలన్నారు.ఉద్యోగాలు కోసం ఎదురుచూసే స్థాయి నుంచి ఉపాధిని సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. దీనికి ఎంతో జ్ఞానంతో పాటు సమ్మిళిత అభివృద్ధి సాధించడం కీలకమన్నారు. ప్రపంచీకరణను అందిపుచ్చుకుని విదేశీ విశ్వవిద్యాలయాలతో కలసి పనిచేయాలన్నారు. భారత దేశంలో నేడు ఎక్కడనుంచయినా, ఎప్పుడైనా జ్ఞానాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మానవ వనరుల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఎన్‌పిటిఇఎల్, మూక్స్ కార్యక్రమాలు ఈ కోవకు చెందుతాయన్నారు. జీవితాతం నేర్చుకోవడం, నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడం ఎంతో ప్రధానమన్నారు. దీనికి అవసరమైన ప్రాథమిక జ్ఞానాన్ని విద్యార్థులకు అందించే ప్రయత్నం విశ్వవిద్యాలయాలు చేయాలన్నారు.

భారతీయ విశ్వవిద్యాలయాలు బోధన, పరిశోధనలో ఆశించదగిన స్థాయిలో ప్రగతి సాధిస్తున్నాయన్నారు. అంతర్జాతీయ సమన్వయం, ఇంటర్ డిసిప్లెనరీ రీసెర్చ్ జరపడం, పరిశ్రమలతో అనుసంధానం కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. అభ్యసనం జీవితాంతం సాగాలని సూచించారు. అభ్యశించడం నూతన అవకాశాలను మనకు పరిచయం చేస్తుందన్నారు. మీ పూర్తి సామర్ధ్యాలను ఉపయోగించి ఉన్నత లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నం జరపాలన్నారు. జ్ఞానాన్ని పొంది తద్వారా ఉన్నత స్థానాలను సాధించడంతో పాటు నైతికత, విలువలను కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. వ్యక్తిత్వం జీవితానికి ఎంతో ప్రధానమని, దీనిని తీర్చిదిద్దుకోవడానికి ఆచార్యులు, తల్లిదండ్రులు సహకారం, సూచనలు స్వీకరించాలని సూచించారు. ఎంత ఉన్నతంగా ఎదగిగా మాతృ సంస్థను మరువద్దన్నారు. మనం పొందే విద్య 50 నుంచి 80 శాతం వరకు రాయితీపై లభించిందేనన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచనతో సాగాలన్నారు.

### దేశ మేధో సంపదలో మీరు భాగం.... గవర్నర్ నరసింహన్

మీరంతా దేశ అత్యుత్తమ మేధో సంపదలో భాగంగా నిలుస్తున్నారు. దేశ అభివృద్ధికి, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో మీ వంతు భూమికను పోషించాలని రాష్ట్ర గవర్నర్, వర్సిటీ చాన్సలర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్ పిలుపునిచ్చారు. వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన తన ప్రసంగంలో భాగంగా మాట్లాడుతూ నిబద్ధత, పట్టుదల, కష్టించి పనిచేసే తత్వం కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. మన విద్యా సంస్థలు విద్యను అందించడంతో పాటు మరన్నో బాధ్యతలను సమాజంలో నిర్వహించాల్సి ఉందన్నారు. వర్సిటీ నెలకొన్న ప్రాంతాన్ని ప్రగతి పథంలో నిలపడానికి కృషిచేయాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్య, పరిశోధనలకు విదేశాలకు వెళ్లడం జరుగుతోందన్నారు. ఇటువంటి మేధావులను కోల్పోవడానికి మనం సిద్దంగా లేవన్న వాస్తవాన్ని గుర్తించడం ఎంతో అవసరమన్నారు.

విశ్వవిద్యాలయంపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించాలన్నారు. వర్సిటీ చాన్సలర్‌గా తాను సగర్వంగా ఒక విషయం చెప్పగలనన్నారు. వర్సిటీ విద్యార్థులను నూతన లక్ష్యాలను సాధించడానికి, ప్రపంచ సమాజ అవసరాలను తీర్చడానికి అవసరమైన సామర్ధ్యాలను అందించి పంపుతున్నామన్నారు. విద్యావంతులు, నైపుణ్యాలు కలిగిన వ్యక్తులు మరింత ఉత్పాదకత అందించే వారిగా, ఆవిష్కర్తలుగా నిలవాల్సి ఉందన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో మీరంగా భాగం అనే విషయాన్ని గుర్తెరగాలన్నారు. విద్యార్థులు పుస్తకాలను చదవడంతో పాటు నూతన చరిత్రను సృష్టించి పుస్తకాలలో చేర్చే స్తాయికి ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మీ శక్తిని, జ్ఞానాన్ని, అభిరుచి దేశానికి వినియోగించాలని, భవిష్యత్తు అంతా మీ చేతుల్లోనే ఉందనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నెల్సన్ మండేలా చెప్పిన ఒక మాట నాకు గుర్తుకు వస్తోంది 'ప్రపంచాన్ని మార్చే బలమైన ఆయుధంగా విద్య నిలుస్తుంది' దీనిని నిజం చేసే దిశగా మీరంతా పనిచేయండి.

### సమాజాన్ని మార్చే శక్తి విద్యకు ఉంది : మంత్రి గంటా

రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ విద్యా రంగానికి 15 శాతం నిధులను రాష్ట్రప్రభుత్వం కేటాయించిందన్నారు. సమాజాన్ని మార్చే శక్తి విద్యకు ఉందని తాను ప్రగాఢంగా విశ్వసిస్తానన్నారు. నైతికత, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం నేడు ఎంతో అవసరమన్నారు. ప్రపంచం వేగంగా మార్పు చెందుతోందని దీనికి అనుగుణంగా విద్యార్థులు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన జరుగుతోందన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు వీటీతో పోటీపడాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నత లక్ష్యం, కష్టించే తత్వం కలిగి ఉండాలన్నారు

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, మాజీ వీసీలు ఆచార్య కె.రామ క్రిష్ణారావు, ఆచార్య బీల సత్యనారాయణ, ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు, నాగార్జున వర్సిటీ వీసీ ఆచార్య ఏ.రాజేంద్ర ప్రసాద్, పాలక మండలి సభ్యులు,సెనేట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. స్నాతకోత్సవంలో 546 మంది డాక్టరేట్‌లు, 6 ఎంఫిల్ డిగ్రీలు అందుకున్నారు. 573 మందికి మెడల్స్, ప్రైజ్‌లను అందించారు.

### పరిశోధన కేంద్రం....ప్రగతి మార్గం....



ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిశోధనలతో ప్రగతి మార్గంలో పయనిస్తోంని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. స్నాతకోత్సవంలో తన నివేదికలో భాగంగా వర్సిటీ సాధించిన ప్రగతిని వివరించారు. వర్సిటీలో ఆచార్యులు, పరిశోధకులు 821 పరిశోధన పత్రాలను జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురిం చారన్నారు. అదే విధంగా 15 పుస్తకాలను రచించారని, 537 మంది డాక్టరేట్‌లు అందుకున్నారన్నారు. ఎనిమిది మంది విశ్రాంత ఆచార్యులు ఎమిరిటస్ హోదాను పొందారన్నారు. 108 విద్యార్థులు రీసెర్చ ఫెలోషిప్‌లు, 48కి పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్‌లు లభించాయన్నారు. విశ్వవిద్యాలయంలో స్మారక ప్రసంగాలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. 10 మంది విశిష్ట ప్రసంగాలు వీటిలో భాగంగా అందించారన్నారు. రక్షణ రంగాలతో వర్సిటీ తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందన్నారు. యూజీసీ గేటెడ్ అటానమీని అందించడం, ఏయూను కేటగిరి 1లో చేర్చడం జరిగిందన్నారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లలో ఏయూ భారతీయ విశ్వవిద్యాలయాలలో 22వ స్థానాన్ని సాధించిందన్నారు. విశ్వవిద్యాలయం 2018-19 వార్షిక బడ్జెట్‌ను 483.91 కోట్లతో ప్రతిపాదించిందని, రాష్ట్ర ప్రభుత్వంలో దీనిలో 313.165 కోట్లు బ్లాక్ గ్రాంట్‌గా అందించడం జరిగిందన్నారు. వర్సిటీలో 12 ప్రయోగశాలలను ఏర్పాటు ఏసామన్నారు. సీమెన్స్ కేంద్రంతో పాటు ప్రొడక్ట్ డిజైన్, వేలిడేషన్ లాబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## గిరిజన వర్సిటీకి మెంటార్ వర్సిటీగా ఏయూ నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్ర విశ్వకళాపరిషత్: కేంద్ర ప్రభుత్వం విజయనగరం జిల్లాలో నెలకొల్పనున్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయానికి మెంటార్‌గా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సమాచారాన్ని ఏయూకు పంపింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి. నాగేశ్వర రావుకు సమాచారం అందించారు. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ కేంద్ర గిరిజన వర్సిటీ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని, మెంటార్ విశ్వవిద్యాలయాన్ని గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఎంహెచ్‌ఆర్‌డి అభ్యర్థనను పరిశీలించిన ప్రభుత్వం ఏయూను మెంటార్ వర్సిటీని నియమించింది.

తాత్కాలిక క్యాంపస్‌ను విజయనగరంలో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన సహకారం అందించాలని ఏయూను కోరింది. దీనికి ఏయూ అధికారులు స్వాగతించారు. నూతన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన సహకారాన్ని, తోడ్పాటును అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలైన ఐఐఎం విశాఖ, ఐఐపిఇలు ఆంధ్రవిశ్వవిద్యాలయం క్యాంపస్‌లోనే కొనసాగుతున్నాయి. వీటి ఏర్పాటుకు సైతం ఏయూ గతంలో సహకారాన్ని అందించింది.

## గ్రూపు విభేదాలకు స్వస్తి చెప్పాలి

అమరావతి: దేశంలో సంఘ్ పరివార్.. కుట్రల కేంద్రంగా మారిందని, ఆ కుట్రలను అమలు చేసే కేంద్రంగా భాజపా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. రిజర్వేషన్లు మంచికోసమే అయితే తాము తప్పకుండా స్వాగతిస్తామని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు గండి కొడతామంటే ఎదిరిస్తామని హెచ్చరించారు. బుధవారం పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. భాజపా తీరుపై మరోసారి విమర్శలు గుప్పించారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



కొయ్యూరు: గిరిజన ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. బుధవారం మండలంలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ముందుగా నల్లగొండ జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి హాజరై లబ్ధిఆరులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. అనంతరం రావణాపల్లి బాలికల పాఠశాలలో గల అదనపు గది డైనింగ్ హాలును ప్రారంభించారు. ఎం.మాకవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ ఎం.మాకవరం పంచాయతీని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం పార్టీలకు అతీతంగా రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం చూపేందుకు జన్మభూమి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతీ కుటుంబం ఏదో ఒక సంక్షేమం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. అనంతరం మాకవరంలో గల చెత్త సంపద కేంద్రంను ప్రారంభించారు. సోలాబు రోడ్డుకు 7కిలో మీటర్ల 3.38 లక్షలు చేపట్టిన బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కొయ్యూరు బాలుర హాస్టల్‌లో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యనారాయణ, జెడ్పీటీసీ శ్రీరామ్మూర్తి, మండల స్పెషల్ ఆఫీసర్ పార్వతమ్మ, వంజంగి కాంతమ్మ, మండల అధ్యక్షులు కొర్రు రామ్మూర్తి, వరహాల బాబు, ఎంపిడిఒ రహమాన్, కొయ్యూరు సిఐ ఉదయ్ కుమార్, ఎస్సై శ్రీనివాసరావు, రుగ్మంధరావు, ఎటిడబ్ల్యూఒ శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ శ్రీనివాస్, డిఇ డివిఎం.రాజు, ఎఇ సుబ్బారావు, ఒ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, హౌసింగ్ అంగన్వాడీలు పాల్గొన్నారు.




ఆంధ్రవిశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)గా పనిచేస్తున్న గారపాటి షర్మిళా సుజాత బుధవారం జరిగిన 85, 86 సంయుక్త స్నాతకోత్సవంలో ఆమె గవర్నర్ నరసింహన్, ఐఐటి ఢిల్లీ సంచాలకులు ఆచార్య వి. రామగోపాలరావు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావ, ఏయూ వీసీ ప్రొ. జి. నాగేశ్వరరావు చేతుల మీదుగా డాక్టరేట్ ఉత్తర్వులను అందుకున్నారు.






## సింహాద్రప్పన్న దర్శనం పూర్వజన్మసుకృతం

### గవర్నర్ నరసింహన్ దంపతులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని బుధవారం తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నరు నరసింహన్ సతీసమేతంగా దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న నరసింహన్ దంపతులకు ఆలయ అధికారులు అర్చక స్వాములు మంగళవాయిద్యాలు నడుమ పూర్ణకుంభతో స్వాగతం పలుకగా బేడా మండపం చుట్టూ ప్రదిక్షణ అనంతరం కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో వీరి గోత్ర నామములతో ప్రత్యేక అర్చనలు చెయ్యగా బెడా మండపంలో వైదికులు స్వామివారి పట్టు శేష వస్త్రమును పర్యవేష్టంగా చుట్టి వేద ఆశీర్వచనం పలికారు. అనంతరం సింహాచలం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ వీరికి స్వామి చిత్రపటం, ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా ఆలయ ఏఈఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com